# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, 5 జూన్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నీట్‌లో 60.84 శాతం ఉత్తీర్ణత..

- రాష్ట్రంలో 47,371 మందికి అర్హత మార్కులు
- 100లోపు ర్యాంకుల్లో తెలంగాణకు ఒకటే
- అనురన్ ఘోష్‌కు 77వ ర్యాంకు
- ఎస్టీ విభాగంలో టాపర్లు మనోళ్లే
- దేశవ్యాప్తంగా 67 మందికి ఒకటో ర్యాంకు
- అందులో ఏపీ విద్యార్థులు నలుగురు

**హైదరాబాద్:** తెలంగాణ నుంచి నీట్ యూజీ పరీక్షకు హాజరైన విద్యార్థుల్లో 60.84 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 79,813 మంది దరఖాస్తు చేసుకోగా, 77,849 మంది పరీక్ష రాశారు. వారిలో 47,371 మంది కనీస మార్కులు సాధించి ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి అర్హత సాధించారు. రాష్ట్రం నుంచి ఈసారి 100లోపు ర్యాంకుల్లో కేవలం ఒకటి మాత్రమే దక్కింది. హైదరాబాద్ నుంచి పరీక్ష రాసిన అనురన్ ఘోష్ 77వ ర్యాంకు సాధించాడు. గత నెల 5వ తేదీన నీట్ యూజీ జరిగింది. ఫలితాలను జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) - 2వ పేజీలో

# సగం.. సగం



- కాంగ్రెస్, భాజపాలకు ఎనిమిదేసి స్థానాలు
- లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవని భారాస
- భారాసకు రెండింటిలోనే రెండో స్థానం...
- 14 చోట్ల మూడో స్థానం
- కారుకు ఓట్లు తగ్గిన చోట లాభపడిన కమలం
- నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌కు తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అత్యధికంగా 5.5 లక్షల మెజార్టీ
- ఎంఐఎందే హైదరాబాద్
- కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హస్తం జయకేతనం

**హైదరాబాద్:** రాష్ట్రంలో హెూరాహెూరీగా సాగిన లోక్‌సభ ఎన్నికల పోరులో కాంగ్రెస్, భాజపాలు సమానంగా సీట్లు దక్కించుకున్నాయి. 17 స్థానాలకు గాను కాంగ్రెస్ ఎనిమిది, భాజపా ఎనిమిది చోట్ల విజయం సాధించగా.. ఎంఐఎం హైదరాబాద్ నియోజకవర్గంలో తిరిగి తన పట్టును నిలుపుకొంది. దశాబ్దకాలం పాటు రాష్ట్రంలో అధికారంలో ఉండి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన భారాస తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఖాతా తెరవకపోగా, రెండు దశాబ్దాల తర్వాత మొదటిసారి లోక్‌సభలో ఆ పార్టీ ప్రాతినిధ్యం కోల్పోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు స్థానాలను గెలిచిన భాజపా ఇప్పుడు ఎనిమిదింటిని దక్కించుకొని బలాన్ని గణనీయంగా పెంచుకొంది. గత ఎన్నికల్లో గెలిచిన నాలుగింటితో పాటు మరో నాలుగు చోట్ల నెగ్గింది. కాంగ్రెస్ బలం మూడు నుంచి ఎనిమిదికి పెరిగింది. అయితే గత లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గెలిచిన మల్కాజిగిరి లోక్‌సభ స్థానాన్ని కోల్పోయింది. కాంగ్రెస్, భాజపాలకు సమానంగా సీట్లు వచ్చినా ఓట్ల శాతంలో కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40.10 శాతం ఓట్లు రాగా, భాజపాకు 35.08 శాతం, భారాసకు కేవలం 16.68 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. భారాస ఓటు భాజపాకు గణనీయంగా మళ్లినట్లు ఫలితాలను బట్టి - 2వ పేజీలో



# ఎన్డీయేకే పీఠం

- 240 సీట్లు గెల్చుకున్న భాజపా.. ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరణ
- మ్యాజిక్ మార్కును దాటిన ఎన్డీయే కూటమి
- కేంద్రంలో మూడోసారి సర్కారు ఏర్పాటుకు రంగం సిద్ధం
- తెలుగుదేశం, జేడీయూలతో కలిసొచ్చిన పొత్తు..
- మళ్లీ ప్రధానిగా నరేంద్ర మోదీ!
- 97 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జయభేరి.. మరో 2 చోట్ల ఆధిక్యంలో.. ఉత్తర్‌ప్రదేశ్‌లో 37 స్థానాలతో సమాజ్‌వాదీ హవా
- బెంగాల్‌లో తృణమూల్‌కే జైకొట్టిన ఓటర్లు
- తమిళనాట సీట్లన్నీ 'ఇండియా' ఖాతాలోకే..
- మధ్యప్రదేశ్‌లో కమలం క్లీన్‌స్వీప్

*కాంగ్రెస్ భయపెట్టినా.. సమాజ్‌వాదీ గట్టి సవాల్ విసిరినా.. తృణమూల్ సత్తా చాటినా.. డీఎంకే దీటుగా ఎదురు నిలబడినా.. ఐదేళ్ల కిందటి స్థాయిలో కాకున్నా.. అఖండ మెజారిటీ రాకున్నా.. కమలం మళ్లీ గెలిచింది! ఆంధ్ర నాట అపూర్వ విజయం దక్కించుకున్న తెలుగుదేశం అండతో.. బిహార్‌లో భుజం కలిపిన జేడీయూ మద్దతుతో.. శివసేన (శిందే) సహకారంతో.. ఎల్‌జేపీ (రాంవిలాస్) చేయూతతో.. కమలం మళ్లీ సాధించింది! విపక్ష ఇండియా కూటమి కలలను కల్లలుగా మారుస్తూ.. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికార పీఠాన్ని ఎన్డీయే ముద్దాడింది. మరో ఐదేళ్లపాటు దేశాన్ని పాలించేందుకు సిద్ధమైంది. ఇక ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడో దఫా బాధ్యతలు చేపట్టడం దాదాపుగా లాంఛనమే! అయితే- ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీని సాధించలేకపోయినా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష కూటమి చూపిన పోరాట పటిమ నిస్సందేహంగా ప్రశంసార్హమే! అధికారం దక్కినా.. అయోధ్య రామమందిరం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో ఓడిపోవడం, సొంతంగా మ్యాజిక్ మార్కును అందుకోలేకపోవడం భాజపాకు నిరాశ కలిగించే అంశాలే!! 'చార్ సౌ పార్' నినాదంతో భాజపా జోరు మీదుంది.. ఆ పార్టీ అఖండ విజయం ఖాయమని ఎగ్జిట్ పోల్స్ అన్నీ ముక్తకంఠంతో జోస్యం చెప్పాయి.. ఇలాంటి పరిస్థితుల్లో- మంగళవారం ఉదయం సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభంలో భాజపాదే స్పష్టమైన పైచేయి! ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు తగ్గట్టే ఆ పార్టీ సొంతంగా 300 మార్కును దాటడం ఇక లాంఛనమే అనిపించింది!! 'ఇండియా'కు దాదాపుగా రెట్టింపు స్థానాల్లో ఎన్డీయే అభ్యర్థులు ఆధిక్యంలో కనిపించారు. కానీ ఒక్కో రౌండ్ గడిచేకొద్దీ పరిస్థితుల్లో మార్పు వచ్చింది. మధ్యాహ్ననికల్లా ఎన్డీయే వైపు తగ్గుతూ.. 'ఇండియా' వైపు సీట్లు పెరిగాయి. పోరు రసవత్తరంగా మారింది. ఫలితంపై ఉత్కంఠ అంతకంతకూ పెరిగింది. ముఖ్యంగా తనకు కంచుకోటల్లాంటి ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, హరియాణాల్లో భాజపాకు గట్టి ఎదురుదెబ్బలు తగలడం సర్వత్రా ఆసక్తి పెంచింది. అనూహ్య ఫలితమేమైనా రాబోతోందా అన్న ప్రశ్న కోట్లమంది మదిలో మొదలైన క్షణాలవి. అయితే మధ్యప్రదేశ్‌ను క్లీన్‌స్వీప్ చేయడంతోపాటు గుజరాత్‌లో పాతిక స్థానాలు దక్కడంతో కమలనాథులు ఊపిరి పీల్చుకున్నారు! హిందీ బెల్ట్‌లో అనూహ్యంగా తగ్గిన స్థానాల సంఖ్యను.. ఒడిశా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మెరుగైన ఫలితాలతో కొంతమేరకు పూడ్చుకోగలిగారు. ఫలితంగా భాజపా 240 స్థానాలతో అధికార పీఠానికి చేరువకాగలిగింది. దాని మిత్రపక్షాలైన తెలుగుదేశం, జేడీయూ, శివసేన (శిందే వర్గం)ల అండతో ఎన్డీయే మరో దఫా పాలనా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.*

**దిల్లీ:** యావత్ భారతావనిని ఉత్కంఠతో ఊపేసిన సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి భాజపాదే పైచేయి అయింది. 240 స్థానాల్లో ఆ పార్టీ గెలిచింది. ఇండియా కూటమి 231 నియోజకవర్గాల్లో గెలిచి, 2 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది. దేశంలోకెల్లా ఏకైక అతిపెద్ద పార్టీగా భాజపా అవతరించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ మార్కు (272)ను మాత్రం అది అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో భాజపా కేంద్రంలో మళ్లీ అధికార పగ్గాలు చేపట్టేందుకు తన మిత్రపక్షాలైన తెలుగుదేశం - 2వ పేజీలో

# మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, భాజపా హెూరాహెూరీ

## చివరకు 4,500 ఓట్ల మెజార్టీతో డీకే అరుణ గెలుపు

## నోటాకు ఆరోస్థానం.. 4,330 ఓట్లు

**మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపింది. మొదటి నుంచి చివరి రౌండ్ వరకు అభ్యర్థుల మధ్య తేడా స్వల్పంగానే ఉండడంతో విజయం ఎవరిని వరిస్తుందోననే ఆసక్తి పెరుగుతూ పోయింది. చివరకు భాజపా అభ్యర్థి డీకే అరుణ.. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిపై 4,500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. భారాస మూడో స్థానానికి పరిమితమైంది. మొత్తం 21 రౌండ్లలో లెక్కింపు జరిగింది. మొదటి నాలుగు రౌండ్ల వరకు డీకే అరుణ ఆధిక్యం చూపారు. ఐదో రౌండ్‌లో కాంగ్రెస్ ముందంజలో ఉంది. తర్వాత మూడు రౌండ్లలో మళ్లీ భాజపా ఆధిక్యం కొనసాగింది. అప్పటికే డీకే అరుణ 18,388 ఓట్లతో ముందంజలో ఉన్నారు. 9వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5,453 ఓట్ల మెజార్టీ వచ్చింది. 11వ, 12వ రౌండ్లలోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యత కొనసాగింది. 12వ రౌండుకు వచ్చే సరికి భాజపా ఆధిక్యత 8,101కు పడిపోయింది. 13, 14, 18వ రౌండ్లలో భాజపా, 15, 16, 17, 19, 20, 21వ రౌండ్లలో - 2వ పేజీలో





# ప్రజల మద్దతు కాంగ్రెస్‌కే..

- ఆశీర్వదించిన ఓటర్లకు ధన్యవాదాలు
- ఎన్నికల ఫలితాలపై సీఎం రేవంత్‌రెడ్డి


**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వ 100 రోజుల పాలనను ఆశీర్వదిస్తూ 8 లోక్‌సభ స్థానాలతో పాటు కంటోన్మెంట్ శాసనసభ ఉపఎన్నికలో విజయం చేకూర్చిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 'మీరు అందించిన ఈ ఆశీర్వాదం మా ఆత్మస్థైర్యాన్ని పెంచింది. మరింత సమర్థ పాలన అందివ్వడానికి ఉత్సాహాన్నిచ్చింది. ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉందన్న విషయాన్ని ఈ ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులకు నా అభినందనలు. కార్యకర్తల శ్రమ, కష్టాలను పార్టీ గుర్తిస్తుంది. బుధవారం(5వ తేదీ)తో ఎన్నికల కోడ్ ముగుస్తోంది. మళ్లీ ప్రజాప్రభుత్వ పాలన మొదలవుతుంది. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తాం' అని - 2వ పేజీలో

# గుబాళించని గులాబీ



- ఒక్క లోక్‌సభ సీటూ దక్కని భారాస
- 14 చోట్ల మూడో స్థానానికే పరిమితం
- రెండు సీట్లలోనే రెండో స్థానం
- అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు లోక్‌సభ స్థానాల్లో ఆధిక్యం..
- ఇప్పుడు ఆ ఏడింటిలోనూ భాజపా విజయం

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో భారాస పార్టీ పత్తా లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేసిన భారాస.. ఏ ఒక్క నియోజకవర్గంలోనూ ప్రభావం చూపలేకపోయింది. ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి భారాస ఏ రౌండ్‌లోనూ ఆధిక్యం కనబర్చలేకపోయింది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్క సీటునూ గెలుచుకోలేక - 2వ పేజీలో



# గ్రూపు-1 పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్:** గ్రూపు-1 ప్రిలిమ్స్ పరీక్షను వాయిదా వేయడానికి హైకోర్టు మంగళవారం నిరాకరించింది. ఈ నెల 9న జరిగే ఈ పరీక్షకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయినందున ఈ దశలో నిర్ణయం తీసుకోలేమని పేర్కొంది. జూన్ 9న - 2వ పేజీలో

# రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయశక్తి భాజపాయే

- భారాసను వద్దనుకునే ప్రజలు కమల దళాన్ని బలపర్చారు
- సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్ పోటీ చేసింది
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి
- ఏపీ ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని వెల్లడి



**హైదరాబాద్, బర్కత్‌పుర, సికింద్రాబాద్:** తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా భాజపా ఎదిగిందనేందుకు లోక్‌సభ ఫలితాలే నిదర్శనమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఓటింగ్ సరళిని బట్టి చూస్తే.. తెలంగాణలో భారాసను వద్దనుకుంటున్న ప్రజలు మోదీ నాయకత్వంలో భాజపా బలపడాలని కోరుకున్నట్టు స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రంలో పార్టీకి 2019 లోక్‌సభ ఎన్నికల కంటే ఓట్లు పెరిగాయని, ఖమ్మం లాంటి నియోజకవర్గంలోనూ లక్షకు పైగా ఓట్లు వచ్చాయని గుర్తుచేశారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్ పార్టీ ప్రధాన పోటీగా నిలిచి భాజపాను ఓడించాలని ప్రయత్నించి విఫలమైందని ఆక్షేపించారు. తెలంగాణ భాజపా పార్లమెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి అభయ్‌పటేల్‌తో - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 5 జూన్, 2024

# ఎన్డీయేకే పీఠం

మొదటి పేజీ తరువాయి

పార్టీ, జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ), శివసేన (శిందే వర్గం) వంటి పార్టీలపై ఆధారపడక తప్పని పరిస్థితి నెలకొంది. అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తవడం, ఆర్టికల్ 370 రద్దు నేపథ్యంలో భాజపా ఉత్సాహంగా ఈ ఎన్నికల బరిలో దిగింది. 400 స్థానాలను గెల్చుకోవడమే లక్ష్యమంటూ 'చార్ సౌ పార్' నినాదమిచ్చింది. అయితే ఆ మార్కుకు చాలా దూరంలో నిలిచిపోయింది. మోదీ రాజకీయాల్లోకి వచ్చాక.. అధికారం కోసం మిత్రపక్షాలపై ఆధారపడాల్సి రావడం ఇదే తొలి సారి. భాజపా సొంతంగా 2019లో 303, 2014లో 282 సీట్లు గెల్చుకుంది.

### మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో హవా.. యూపీ, రాజస్థాన్‌లలో బోల్తా

ఎప్పట్లాగే మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో భాజపా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిం చింది. మధ్యప్రదేశ్‌లోని 29 స్థానాలను క్లీన్‌స్వీప్ చేసిన పార్టీ.. గుజరాత్‌లో 25 చోట్ల జయభేరి మోగించింది. ఒడిశాలో ఏకంగా 20 స్థానాలను తన ఖాతాలో వేసుకొని ఔరా అనిపించింది. బిహార్‌లో ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన జేడీయూ 12 సీట్లతో సత్తాచాటింది. అక్కడ భాజపా కూడా డజను స్థానాలు దక్కించుకుంది. దిల్లీలోని ఏడు స్థానాలూ కమలం ఖాతాలోకే వెళ్లాయి. హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఉత్తరాఖండ్ కూడా ఆ పార్టీకే జైకొట్టాయి. అయితే దేశంలోకెల్లా అత్యధికంగా 80 లోక్‌సభ స్థానాలున్న యూపీలో, తనకు పట్టున్న రాజస్థాన్‌లో కమలదళానికి తీవ్ర నిరాశ ఎదురైంది. 2019లో 62 సీట్లు గెల్చుకున్న యూపీలో ఈసారి సమాజ్‌వాదీ పార్టీ (37) కంటే వెనకబడి 33 స్థానాలకు పరిమితమైంది. రాజస్థాన్‌లో మొత్తం 25 సీట్లు ఉండగా.. కేవలం 14 చోట్ల గెలిచింది. హరియాణాలోని పది సీట్లను ఐదేళ్ల కిందట క్లీన్‌స్వీప్ చేసిన పార్టీ.. ఈసారి సగం స్థానాలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మహారాష్ట్రలో ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం), శివసేన (శిందే వర్గం)లతో జట్టు కట్టిన భాజపాకు ఆశించిన ఫలితాలు దక్కలేదు. మోదీ వారణాసిలో హ్యాట్రిక్ విజయం సాధించారు. అయితే 2019 నాటి(4.79 లక్షలు)తో పోలిస్తే ఈసారి ఆయన చాలా తక్కువగా 1.52 లక్షల ఓట్ల ఆధిక్యంతో సరిపెట్టుకున్నారు. దక్షిణ భారత్‌లో ఈసారి గణనీయ ఫలితాలు సాధిస్తామంటూ ముందునుంచీ బలంగా చెప్పిన భాజపా నిరాశకు గురికాక తప్పలేదు. తమిళనాట ఆ పార్టీ బోణీ కూడా కొట్టలేకపోయింది. అక్కడి 39 సీట్లూ 'ఇండియా' ఖాతాలోకే వెళ్లాయి. అందులో డీఎంకే వాటా 22 కాగా, కాంగ్రెస్ వాటా 9. దక్షిణాదిలో తనకు మంచి పట్టున్న రాష్ట్రమైన కర్ణాటకలో 28 స్థానాలకుగాను కేవలం 17 సీట్లలోనే విజయం సాధించింది. కాంగ్రెస్, వామపక్షాలకు కంచుకోటలాంటి కేరళలో బోణీ కొట్టడం కమలదళానికి కాస్త ఊరటనిచ్చే విషయం.

**కాంగ్రెస్‌కు పునరుజ్జీవం:** గత రెండు ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష హోదా సాధించలేకపోయిన కాంగ్రెస్ ఈసారి స్ఫూర్తిదాయక ఫలితాలు సాధించింది. కడపటి వార్తలందే సమయానికి 97 స్థానాల్లో గెలిచి, మరో 2 నియోజకవర్గాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. హస్తం పార్టీ కేరళలో 14 సీట్లతో సత్తాచాటింది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, రాజస్థాన్, తెలంగాణ, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణాల్లో మెరుగైన ఫలితాలు దక్కించుకుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తాను పోటీ చేసిన రెండుచోట్లా విజయం సాధించారు. వయనాడ్‌లో 3.64 లక్షలు, రాయ్‌బరేలీలో 3.90 లక్షల ఓట్ల ఆధిక్యం దక్కించుకున్నారు. సార్వత్రిక సమరంలో ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) పెద్దగా ప్రభావం చూపలేదు. పంజాబ్‌లో 3 సీట్లు గెల్చుకున్న ఆ పార్టీ.. దిల్లీలో ఖాతా తెరవలేకపోయింది.

### బెంగాల్‌లో దీదీ దూకుడు:

ఈ ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షించిన రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ఒకటి. అక్కడ మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ కంటే భాజపా ఎక్కువ సీట్లు సాధిస్తుందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. రాష్ట్రంపై తన పట్టును మరింత పదిలం చేసుకుంటూ తృణమూల్ 29 సీట్లు గెల్చుకుంది. కమలనాథులు 12 స్థానాలకే పరిమితమయ్యారు. మొత్తంగా ఈ ఎన్నికలు కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీల పునరుత్థానాన్ని గట్టిగా చాటిచెప్పాయి. ఎన్డీయే ప్రభుత్వంపై వరుసగా మూడోసారి విశ్వాసం ఉంచుతూ ప్రజలు ఇచ్చిన తీర్పు దేశ చరిత్రలో నిలిచిపోతుంది. ఓటరు దేవుళ్లు చూపించిన ఈ అభిమానానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు గత దశాబ్దకాలంగా చేస్తోన్న మంచి పనులన్నింటినీ ఇకపైనా కొనసాగిస్తానని హామీ ఇస్తున్నా. ఎన్డీయే విజయం కోసం శ్రమించిన కార్యకర్తలకు అభినందనలు. వారి అవిరళ కృషిని మాటల్లో వివరించలేను. రాజ్యాంగ పరిరక్షణ కోసం అతిపెద్ద తొలి అడుగు పడింది. పేదలు, అణగారిన వర్గాలవారే ఇందులో కీలక పాత్ర పోషించారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం తెదేపా, జేడీయూ వంటి మాజీ భాగస్వామ్య పక్షాలను సంప్రదించే అంశంపై'ఇండియా' కూటమి సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం.

# ఫోన్ ట్యాపింగ్ వ్యక్తిగత గోప్యతలోకి చొరబాటే..

## తీవ్రంగా పరిగణించాల్సిన అంశమన్న హైకోర్టు
## కౌంటర్లు దాఖలు చేయాలంటూ
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు
## విచారణ జులై 3కు వాయిదా

**హైదరాబాద్:** గత భారాస ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులతోపాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లనూ ట్యాప్ చేయడంపై మంగళవారం హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇది సాధారణ అంశం కాదని వ్యక్తిగత గోప్యతలోకి చొరబాటేనని పేర్కొంది. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. అంతేకాకుండా జాతీయ భద్రతకు చెందిన అంశంగా పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. 4 వారాల్లోగా పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. సస్పెండ్ అయిన ఎస్‌బీఐ అదనపు ఎస్పీ భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులు, ప్రైవేటు వ్యక్తులతోపాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలను హైకోర్టు సుమోటోగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, నిఘా విభాగం అదనపు డీజీపీ తదితరులకు నోటీసులు జారీచేసింది. దీన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరముందంటూ డిప్యూటీ సొలిసిటర్ జనరల్ జి.ప్రవీణ్‌కుమార్‌ను ఉద్దేశించి పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ దీంతో ఏకీభవిస్తూ ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తోందని తెలిపారు. ఈ దశలో సీనియర్ న్యాయవాది, మాజీ అడ్వొకేట్ జనరల్ కె.రామకృష్ణారెడ్డి జోక్యం చేసుకుంటూ ఇది రాష్ట్ర పరిధిలోని అంశం కాదని, టెలిగ్రాఫ్ చట్టం కేంద్రం పరిధిలోనిదన్నారు. పీయూసీఎల్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏర్పాటైన కమిటీ దృష్టికి ఈ అంశం వెళ్లాల్సి ఉందన్నారు. దీనిపై ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ఈ దశలో ఎలాంటి సూచనలు అవసరం లేదని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించిన తర్వాత కోర్టుకు సహకరించవచ్చని పేర్కొంది. సుమోటోగా తీసుకున్న అంశంపై ఒకే రోజులో ఉత్తర్వులు ఇవ్వలేమంది. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను జులై 3వ తేదీకి వాయిదా వేసింది.

# సగం.. సగం..

మొదటి పేజీ తరువాయి

స్పష్టమవుతోంది. కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల కంటే ఓటు శాతాన్ని పెంచుకున్నా, భారాస గణనీయంగా కోల్పోయిన ఓటు భాజపాకు లాభించింది. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, భువనగిరి, నాగర్‌కర్నూల్, జహీరాబాద్, పెద్దపల్లి స్థానాలను కాంగ్రెస్‌బీ సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ స్థానాలను భాజపాబీ హైదరాబాద్‌ను ఎంఐఎం దక్కించుకున్నాయి. భాజపా నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా పోటీ చేసిన మరో ఇద్దరు సిటింగ్ ఎంపీలు గెలుపొందారు. నల్గొండ నుంచి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌కు తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అత్యధికంగా 5.5 లక్షల మెజార్టీ వచ్చింది. మహబూబ్‌నగర్ నుంచి భాజపా తరఫున డి.కె. అరుణ అతి తక్కువగా 4,500 ఓట్ల తేడాతో గెలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండే మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో భాజపా, కాంగ్రెస్ మధ్య ఉత్కంఠ పోరు సాగగా, చివరకు కమలమే గెలిచింది. రాష్ట్రంలో పైకి త్రిముఖ పోటీలా కనిపించినా ప్రధాన పోటీ కాంగ్రెస్, భాజపాల మధ్యనే సాగిందన్న విషయం ఫలితాలను బట్టి స్పష్టమవుతోంది.

### అసెంబ్లీ ఫలితాలకు తగ్గట్లుగానే కాంగ్రెస్‌కు సీట్లు!

ఆరునెలల క్రితం 64 అసెంబ్లీ స్థానాలను గెల్చుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు దక్కించుకోవాలని తీవ్రంగా ప్రయత్నించింది. మంత్రులను, ముఖ్యనాయకులను లోక్‌సభ స్థానాల వారీగా ఇన్‌ఛార్జులుగా నియమించి హోరాహోరీగా పోరాడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముమ్మరంగా ప్రచారం చేశారు. అయితే ఒక్క మహబూబ్‌నగర్ మినహా మిగిలిన ఎనిమిది స్థానాలను కాంగ్రెస్ గెల్చుకొంది. మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో భారాస కంటే లక్ష ఓట్ల ఆధిక్యాన్ని సాధించిన కాంగ్రెస్... లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం గట్టిగా పోరాడి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం పరిధిలో కేవలం లక్షా 13 వేల ఓట్లు సాధించిన భాజపా ఇప్పుడు ఏకంగా 5.10 లక్షల ఓట్లను సాధించి లోక్‌సభ సీటును దక్కించుకొంది. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఐదు లక్షలకు పైగా ఓట్లు పొందిన భారాస ఈ సారి 1.54 లక్షలకు పరిమితమైంది. ఇక్కడే కాదు భారాస భారీగా ఓట్లను కోల్పోయిన చోట భాజపా ఎక్కువగా లబ్ధి పొందింది. నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్ తదితర లోక్‌సభ నియోజకవర్గాల్లో భాజపాకు అసెంబ్లీ ఎన్నికలకు మించి ఓట్లు వచ్చాయి. ఆదిలాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పుడు భాజపాకు గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ... అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పోటీ ఇచ్చిన భారాస ఇప్పుడు భారీ తేడాతో ఓడిపోవడం గమనార్హం.

### వైభవం కోల్పోయిన గులాబీ జెండా

తెలంగాణ ఆవిర్భావం తర్వాత తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమిపాలైన భారాసను లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ ఎన్నికల్లో గులాబీ జెండా వైభవం కోల్పోయింది. పార్టీ అధినేత కేసీఆర్ సహా ముఖ్య నేతలు విస్తృతంగా ప్రచారం చేసినా ఫలితం దక్కకపోగా, పలు నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు నామమాత్రపు పోటీ కూడా ఇవ్వలేకపోయారు. ఆరునెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఆధిక్యం సాధించగా, ఆ ఏడింటిలోనూ ఇప్పుడు భారాస మూడో స్థానానికి పరిమితమైంది. శాసనసభ ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ స్థానాలను గెల్చుకొన్న మల్కాజిగిరి, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాల్లో కూడా సత్తా చాటలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం నుంచి కోలుకొని లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కాకపోవడం, అభ్యర్థుల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, కింది స్థాయి నుంచి కార్యకర్తలను సమాయత్తం చేయకపోవడం తదితర కారణాలతో ఆ పార్టీకి పూర్తిగా వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. భారాస అధ్యక్షుడు కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర సందర్భంగా జనాన్ని సమీకరించడం, ముఖ్యనాయకులు కేటీఆర్, హరీశ్‌రావులు వచ్చినప్పుడు రోడ్‌షోలు నిర్వహించడం మినహా, నియోజకవర్గ స్థాయి నాయకులు, ప్రత్యేకించి ఎమ్మెల్యేలు ఉన్న చోట్ల ప్రాధాన్యం ఇచ్చి లోక్‌సభ ఎన్నికల్లో పని చేయలేదన్న అభిప్రాయం ఉంది. కేసీఆర్, పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావులు ప్రాతినిధ్యం వహించే గజ్వేల్, సిద్దిపేట అసెంబ్లీ స్థానాలు ఉన్న మెదక్ లోక్‌సభ స్థానంలో కూడా భారాస మూడో స్థానానికి పరిమితమైంది. 17 లోక్‌సభ స్థానాల్లో ఖమ్మం, మహబూబాబాద్‌లో రెండు చోట్ల మాత్రమే భారాస రెండో స్థానంలో నిలవగా, 14 చోట్ల మూడో స్థానానికి పరిమితమైంది. హైదరాబాద్‌లో నాలుగో స్థానంలో నిలిచింది.

### పట్టు సాధించిన భాజపా

తెలంగాణలో భాజపా పట్టు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో నామమాత్రంగా సీట్లు పొందిన ఆ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా ఎనిమిది సీట్లు గెలుచుకొంది. కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అన్నట్లుగా నిలిచింది. తెలంగాణలో మంచి అవకాశాలున్నాయని భావించిన భాజపా అధిష్ఠానం రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించింది. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు అన్ని జాగ్రత్తలూ తీసుకుంది. భారాస ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టి విజయం సాధించింది. భారాసకు ఆయువుపట్టు లాంటి కరీంనగర్‌లో భారీ ఆధిక్యంతో విజయాన్ని నమోదు చేసింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ఉన్న మెదక్ లోక్‌సభ స్థానాన్ని కూడా దక్కించుకొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ ఉండే మహబూబ్‌నగర్ కూడా భాజపా ఖాతాలో చేరింది. మల్కాజిగిరిలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ 3.91 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలవగా, కరీంనగర్‌లో బండి సంజయ్ 2.25 లక్షల ఓట్ల మెజార్టీని సాధించారు.

# గుబాళించని గులాబీ

మొదటి పేజీ తరువాయి

చతికిలపడింది. కేవలం ఖమ్మం, మహబూబాబాద్‌లలో మాత్రమే రెండో స్థానం పొందింది. 14 సీట్లలో మూడో స్థానం, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో నాలుగో స్థానానికి పరిమితమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం తీవ్ర నైరాశ్యంలో ఉన్న భారాస పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కకపోవడం పెద్ద ఎదురుదెబ్బే. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకూ తెలంగాణలో ఒక్క ఎంపీ సీటును కూడా గెలుచుకోకపోవడం ఇదే తొలిసారి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారాస ఓటమి పాలైనా.. కనీసం 39 స్థానాలు సాధించి ప్రధాన ప్రతిపక్ష హోదాలో నిలిచింది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి.. స్థానాల పరిధిలో తన ఆధిక్యాన్ని చాటింది. లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఏడు స్థానాల్లో కూడా ఉనికిని చాటుకోలేకపోయింది. అవన్నీ భాజపా గెలుచుకొంది. భారాసకు కంచుకోటగా భావించే మెదక్ పార్లమెంటు స్థానంలోనైనా గెలుస్తామని ఆశించినా.. అది కూడా భంగపాటే అయింది. ఈ ఎన్నికల్లో జాతీయస్థాయిలో కేసీఆర్ పాత్ర ఏమీ ఉండదనే భావనతో పార్టీ శ్రేణులు కూడా భారాస అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోలేదని అర్థమవుతోంది. కాంగ్రెస్, భాజపాలకు తామే బలమైన ప్రత్యామ్నాయమనే విశ్వాసాన్ని పార్టీ శ్రేణుల్లో నింపడంలో భారాస అధిష్ఠానం విఫలమైంది. పార్లమెంటులో ప్రశ్నించే తెలంగాణ గొంతుకను గెలిపించాలని ఆ పార్టీ చేసిన విజ్ఞప్తిని ప్రజలు తిరస్కరించారు.

### ఆదిలోనే నీరుగారిన పోరు

పార్లమెంటు ఎన్నికల్లో భారాస మొదటి టికెట్‌ను సిటింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డికి ప్రకటించారు. కానీ ఆయన కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ తర్వాత వరంగల్ టికెట్‌ను అరూరి రమేశ్‌కు ఇస్తామంటే ఆయన వద్దని భాజపాలో చేరారు. కడియం శ్రీహరి కుమార్తె కావ్యకు టికెట్ ఇస్తే.. ఆమె వెంటనే కాంగ్రెస్‌లో చేరి, ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పక్షాన సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా నిలబడ్డారు. మరికొందరు ఎమ్మెల్యేలు కూడా బయటకు వెళ్లిపోతారనే ప్రచారం జోరుగా సాగడం పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన అభద్రతా భావం కొట్టుమిట్టాడింది. అధిష్ఠానం దీన్ని చక్కదిద్దే ప్రయత్నం చేసినా అప్పటికే ఆలస్యమైంది. కాంగ్రెస్, భాజపాలకు ప్రత్యామ్నాయం భారాసనే అనే విశ్వాసాన్ని.. పార్టీలో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో పెంపొందించలేకపోయారు. దీంతో ఎన్నికల పోరు మొదలుకాకముందే భారాస పోటీలో లేకుండా పోయిందని విశ్లేషకులు చెబుతున్నారు.

### కేసీఆర్ బస్సుయాత్ర చేసినా...

భారాసకు ఎంపీ సీట్లు ఇచ్చినా.. రాష్ట్రానికి ప్రత్యేకంగా లబ్ధి చేకూర్చేది ఏమీ లేదనే భావనతో ఓట్లు వేశారని తెలుస్తోంది. దీంతో జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే కాంగ్రెస్, భాజపాల వైపు మొగ్గుచూపారు. అసెంబ్లీ ఎన్నికలైన మూడున్నర నెలలకే పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో.. పార్టీని పునరుత్తేజం చేయడంలో భారాస అధిష్ఠానానికి తగినంత సమయం లభించలేదనే భావన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. 16 రోజులపాటు కేసీఆర్ బస్సు యాత్రతో విస్తృత ప్రచారం చేసినా ఫలితం దక్కలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని స్థానాల్లో భారాస ఎమ్మెల్యేలు గెలిచినా.. పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడి ఓటర్లు 'కారు'కు బదులు కమలం వైపు మొగ్గు చూపారు.

### పూర్తి పరాజయం ఇదే తొలిసారి

భారత రాష్ట్ర సమితి (నాటి తెరాస) పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా పార్లమెంటులో ప్రాతినిధ్యం కోల్పోయింది. 23 ఏళ్ల పార్టీ చరిత్రలో ఇంతటి పరాభవం ఎప్పుడూ చవిచూడలేదు. ఏ ఎన్నికల్లో పోటీ చేసినా సున్నా ఫలితాల వంటి చేదు అనుభవం ఎదురుకాలేదు. ఎంపీటీసీ మొదలు.. ఎంపీ వరకు ఏ ఎన్నికలు జరిగినా ఎంతో కొంత విజయమే దక్కింది తప్ప.. పూర్తి ఓటమి పొందిన చరిత్ర లేదు. లోక్‌సభ ఎన్నికలనే పరిగణనలోకి తీసుకుంటే..2001లో ఆవిర్భవించిన తెరాస.. 2004 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జట్టు కట్టి బరిలో దిగింది. ఆరు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి.. అయిదు చోట్ల విజయం సాధించింది. ఆనాడు కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో గెలిచిన కేసీఆర్.. తర్వాత ఎంపీ పదవికి రాజీనామా చేశారు. అదే స్థానంలో 2006, 2008 ఉప ఎన్నికలు రాగా.. రెండుసార్లూ ఆయన విజయం సాధించారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో మహాకూటమి పొత్తులో భాగంగా.. తెరాస తొమ్మిది స్థానాల్లో పోటీ చేసి రెండింట గెలిచింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014లో 17 లోక్‌సభ స్థానాల్లోనూ పోటీ చేసి 11 చోట్ల నెగ్గింది. ఆనాడు కేసీఆర్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో.. మెదక్ ఎంపీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలోనూ గులాబీ పార్టీయే గెలిచింది. 2014లో వరంగల్ లోక్‌సభ సభ్యునిగా గెలిచిన కడియం శ్రీహరి రాజీనామా చేయడంతో.. 2015లో జరిగిన ఉప ఎన్నికలోనూ 'కారు' జోరు చూపి విజయం సాధించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 17 స్థానాల్లో పోటీ చేసి 9 చోట్ల గెలిచింది. తాజాగా 17 స్థానాల్లో ఒక్కటీ గెలవలేదు.

# రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయశక్తి భాజపాయే




మొదటి పేజీ తరువాయి

కలిసి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మంగళవారం రాత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'తెలంగాణ ప్రజలు తొలిసారిగా భాజపాకు సొంతంగా అత్యధిక స్థానాలను కట్టబెట్టారు. మోదీ నాయకత్వంపై విశ్వాసంతోనే అది సాధ్యమైంది. మేం గెలుపొందని స్థానాల్లోనూ ఓటింగ్ శాతాన్ని పెంచుకున్నాం. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రజలను మభ్యపెట్టేవే తప్ప, ఆచరణ సాధ్యమైనవి కావని ప్రజలు గుర్తించారు.

### తప్పుడు ప్రచారాన్ని నమ్మలేదు

కాంగ్రెస్ పార్టీ ఫేక్‌వీడియోలు తయారుచేయడంతోపాటు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. భాజపా గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్, భారాసలు తప్పుడు ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించలేదు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్యారంటీలను అమలు చేస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో ప్రజలు ఆ పార్టీని నమ్మలేదు. పైగా దేవుళ్ల మీద ఒట్లు వేసి కాలం గడుపుతున్నట్లు అర్థం చేసుకున్నారు. మొత్తంగా కాంగ్రెస్ ఆర్నెల్ల పాలన చూసిన తర్వాత తెలంగాణ ప్రజలు నిరాశకు గురయ్యారు. అందుకే వారికి భాజపా ప్రత్యామ్నాయంగా కనిపించింది. కాంగ్రెస్‌కు 50 శాతం సీట్లు కూడా రాలేదు. ఈ ఫలితాలను ఏరకంగా రెఫరండంగా తీసుకుంటారో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పాలి.

### భారాస తుడిచిపెట్టుకుపోయింది

ఆర్నెల్ల క్రితం వరకు రాష్ట్రాన్ని పాలించిన భారాస ఇప్పుడు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. భారాస కంచుకోట మెదక్ ను బద్దలుకొట్టి జెండా ఎగరేశాం. తెలంగాణ ప్రజలు పార్టీకి ఎనిమిది సీట్లు ఇచ్చినందున...రానున్న రోజుల్లో మరింత అంకితభావంతో పనిచేస్తాం. భవిష్యత్తులో మరింత బలాన్ని పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించుకుంటాం' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అరుణాచల ప్రదేశ్, ఒడిశా, సిక్కిం, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ నాయకత్వంలో అధికారంలోకి వచ్చామన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నాయకత్వంలో ఏపీ ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని అభిప్రాయపడ్డారు.

# నీట్‌లో 60.84 శాతం ఉత్తీర్ణత..

మొదటి పేజీ తరువాయి

మంగళవారం వెల్లడించింది.

**67 మందికి సమాన పర్సంటైల్:** దేశవ్యాప్తంగా ఈసారి 23.33 లక్షల మంది పరీక్ష రాశారు. వారిలో 13.16 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 67 మందికి సమాన పర్సంటైల్(99.997129) దక్కడంతో వారందరికీ ఒకటో ర్యాంకు కేటాయించారు. వారిలో 14 మంది అమ్మాయిలు, 53 మంది అబ్బాయిలు. ఒకటో ర్యాంకు సాధించిన నలుగురు ఏపీ విద్యార్థులున్నారు. రాజస్థాన్ నుంచి అత్యధికంగా 11 మంది విద్యార్థులున్నారు.

**జనరల్‌కు కటాఫ్ మార్కులు 164:** పరీక్ష 720 మార్కులకు నిర్వహించగా జనరల్ విభాగం విద్యార్థులకు కటాఫ్ మార్కులను 164గా నిర్ణయించారు. అంటే 164 మార్కులు వస్తేనే ఎంబీబీఎస్, ఇతర కోర్సుల్లో చేరడానికి అర్హత పొందుతారు. ఇక బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 129, ఈడబ్ల్యూఎస్‌కు 146 మార్కులు తప్పనిసరి.

**ఎస్టీ కేటగిరీలో టాప్ ర్యాంకు 167:** ఎన్టీఏ కేటగిరీల వారీగా టాప్ 10 ర్యాంకులను ప్రకటించింది. ఎస్టీ కేటగిరీలో తెలంగాణకు చెందిన గుగులోతు వెంకట నృపేష్ 167వ ర్యాంకు, లావుడ్య శ్రీరామ్ నాయక్ 453వ ర్యాంకు సాధించి దేశవ్యాప్తంగా తొలి రెండు స్థానాలు సాధించిన వారి జాబితాలో నిలిచారు. గత ఏడాది తో పోల్చుకుంటే ఈసారి రాష్ట్రం నుంచి పోటీపడిన అభ్య ర్థుల సంఖ్య పెరగగా, ఉత్తీర్ణత శాతమూ పెరగడం విశేషం. పోయిన సంవత్సరం 72,842 మంది పరీక్ష రాయగా 42,654 మంది(58.55 శాతం) ఉత్తీర్ణులయ్యా రు. ఈసారి 77,849 మంది పరీక్ష రాయగా..47,371 మంది(60.84 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

# గ్రూపు-1 పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరణ

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-1, ఎగ్జిక్యూటివ్ పోస్టులకు స్క్రీనింగ్ పరీక్ష ఉన్నందున గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను మరో తేదీకి మార్చాలని ఎం.గణేశ్, భూక్యా భరత్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు. టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రంలో రెండు ఇంటెలిజెన్స్ పోస్టులకు 700 మంది అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, గ్రూప్-1కు 4 లక్షల మందికి పైగా ఆశావహులు పోటీపడుతున్నారని తెలిపారు. కొంత మంది కోసం లక్షల మంది భవిష్యత్తును పణంగా పెట్టడం సరికాదన్నారు. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా వేయడానికి నిరాకరించారు.

# ప్రభుత్వం పాచిక పారలేదు.. ఎక్కడైనా ధర్మమే గెలుస్తుంది

### మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి) కాంగ్రెస్ పాలక ప్రభుత్వం, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసి తనను ఓడించేందుకు సకల ప్రయత్నాలు చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉన్నానని, తన విజయానికి కృషి చేసిన బిజెపి కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా ఈటల రాజేందర్ తన సమీప అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పై 3 లక్షల 91 వేల 655 ఓట్ల మెజారిటీతో మల్కాజిగిరి ఎంపీగా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈటల రాజేందర్ కు పార్లమెంటు సభ్యునిగా సర్టిఫికెట్ను అందజేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీగా తనను గెలిపించిన బిజెపి కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



## మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ ఘనవిజయం..!

**నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న..!**

**మల్కాజ్గిరి సైనికుడిల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటా..!**

**మేడ్చల్ జిల్లా, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్..!**

వాయిస్ టుడే న్యూస్, జూన్ 04 మేడిపల్లి : మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ 3.50 లక్షల పైగా ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ మేరకు ఈటల రాజేందర్ కీసర హెూలీ మేరీ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లో మీడియా పాయింట్ వద్ద ఈటల రాజేందర్ మాట్లాడుతూ బిజెపికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. మీ విశ్వాసానికి తగ్గట్లు నా పని ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం కొట్లాడం తోపాటు మోదీ ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాను అని అన్నారు. దేశంలో 300కు పైగా సీట్లతో మూడోసారి మోడీ అధికారంలోకి రాబోతున్నట్లు తెలిపారు. పది సంవత్సరాల తర్వాత కూడా దేశ ప్రజలు మోడీని కోరుకుంటున్నారు అంటేనే వారి పట్ల ఉన్న అభిమానం అర్థం చేసుకోవచ్చు అని మల్కాజ్గిరి సైనికుడిలా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈటల రాజేందర్ గెలుపుతో మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్, పిర్జాదిగూడ కార్పొరేషన్లలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పటాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## గుర్తు తెలియని యాచకురాలి మృతి

సికింద్రాబాద్, జూన్ 4(వాయిస్ టుడే ప్రతినిధి): గుర్తు తెలియని యాచకురాలు మృతి చెందిన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 1వ తేదీన మీర్జాల్గూడ రైల్వే క్వార్టర్స్ సమీపంలో విధులు నిర్వర్తిస్తున్న రైల్వే ఉద్యోగి మురళీ కృష్ణకు ఒక మృతదేహం కనిపించింది. వెంటనే దానిని పరిశీలించి, గుర్తు తెలియని మహిళగా నిర్ధారించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని, క్లూస్ టీంను సైతం పిలిపించి ఆధారాలు సేకరించారు. సమీపంలోని వారిని విచారించగా, ఆమె యాచకురాలని తేలింది. గత కొన్ని రోజులుగా రైల్వే క్వార్టర్ల ప్రాంతంలో ఆహారాన్ని భిక్షంగా తీసుకుని కాలం వెళ్లదీసుకునేదనీ, ఈ క్రమంలో ఆహారం దొరక్క అనారోగ్యంతో ఆమె మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## కంటోన్మెంట్లో కాంగ్రెస్ గెలిచిన ఆనందంలోనాయకుల సంబరాలు

**ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తాము: జంపన ప్రతాప్**

కంటోన్మెంట్, జూన్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ గెలుపొందడంతో బోయిన్పల్లి ప్లే గ్రౌండ్ సమీపంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలునిర్వహించుకున్న . కాంగ్రెస్ నాయకులూ కార్యకర్తలు టపాసూలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. జై కాంగ్రెస్ . జై రేవంతన్న. జై జంపన్న నినాదాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కంటోన్మెంట్ లో బిఆర్ఎస్ నేతలు అభివృద్ధి ని కాగితాల్లో చూపెట్టారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ లో చేయాలనీ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ సారథ్యంలో కంటోన్మెంట్ లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయాని హామీచ్చారు. రామన్నకుంట చెరువు అభివృద్ధి. రోడ్ల. తాగునీటి సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్. షకీబ్. అజీమ్. జ్ఞాన్ ప్రకాష్. అశోక్. రాజు. అజిత్. రమేష్. మాల్యాద్రి. ప్రభాకర్. రామారావు. వరప్రసాద్. ముకేశ్ యాదవ్. దుర్గయ్య. అంజాద్. అరుణ్ యాదవ్. అశోక్ ముదిరాజ్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నూతన అధ్యయనానికి తెరలేపాం

**తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తా: కిషన్ రెడ్డి**




సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): బిజెపి చరిత్రలో తెలంగాణలో స్వతంత్రంగా పోటీ చేసి 8 పార్లమెంటు సీట్లు సాధించి నూతన రాజకీయ అధ్యయనానికి తెరలేపామని సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో కిషన్ రెడ్డి ఓట్ల లెక్కింపు ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారుల నుండి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపిని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి కృషిచేస్తామన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది పార్లమెంట్ స్థానాల్లో ప్రజలు బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలనే ఆకాంక్షతో ఎన్నో రకాల ఒత్తిళ్ళ ను అధిగమించి బిజెపిని గెలిపించడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రధానమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయ, సహకారాలతో తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన విజయాన్ని కృషిచేసిన పార్లమెంట్ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి విజయంతో కూకట్పల్లిలో సాంబరాలు



కూకట్ పల్లి, జూన్ 4(వాయిస్ టుడే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సర్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేతనారా చంద్రబాబు నాయుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు అఖండ విజయం సాధించడం పట్ల కూకట్ పల్లి లో కే.నగేష్ ఆధ్వర్యంలో అభిమానులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నపురం లక్ష్మణరావు, పూర్ణ,రామకృష్ణ,నారాయణ రావు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు

**తనకల సహకారమైందంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్**

కంటోన్మెంట్, జూన్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన శ్రీ గణేష్ విజయం సాధించారు. తన సమీప అభ్యర్థి వంశాతిలక్ పై13206 ఓట్ల మెజారిటీతో శ్రీ గణేష్ గెలుపొందారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది వార్డులలో పోలైన 1,32,414 ఓట్లకు 17 రౌండ్లలో జరిగిన లెక్కింపు లోకాంగ్రెస్ 53274,బిజెపి 40241, భారాసా 34221 ఓట్లు సాధించారు. బిజెపి నుండి పోటీ చేసిన వంశ తిలక్ రెండవ స్థానంలో నిలిచారు. బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన సాయన్న కుమార్తె నివేదిత మూడవ స్థానానికి పరిమితం అయ్యారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ తన కల సాకారమైందని, ఇకపై కంటోన్మెంట్ అభివృద్ధి ధ్యేయంగా పాలన సాధిస్తానని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం తరపున వచ్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తన విజయానికి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కే జై కొట్టిన దేశ ప్రజానీకం

**INDIA కూటమి దే అసలైన గెలుపు**

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**



సికింద్రాబాద్, జూన్ 4(వాయిస్ టుడే ప్రతినిధి): దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశ ప్రజానీకమంతా కాంగ్రెస్ పార్టీకే జై కొట్టారని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్రెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్రెడ్డి లు అన్నారు. ఇండియా కూటమిదే అసలైన గెలుపని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విజయం సాధించిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకోవాలని చూసిన బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కేంద్రంలో సైతం కాంగ్రెస్ అధికారం చేపట్టే శుభ పరిణామాలు రావాలని ఆకాంక్షించారు.



## ఏపీలో టీడీపీ విజయంతో ఓయూలో సంబురాలు

**ఏపీ ఓటర్స్‌కు పాదాభివందనం: తలారి శ్రీనివాసరావు**

సికింద్రాబాద్, జూన్ 4(వాయిస్ టుడే ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంతో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కీలక సమయంలో ఏపీ ప్రజలు ఇచ్చిన తీర్పు చిరస్మరణీయమన్నారు. ఏపీ ఓటర్లకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గణేష్ యాదవ్ , నాయుడు , వేమూరు సతీష్ , శ్రీనివాస్, మురళీ కృష్ణ , రాజ్ , రాము జనసేన విద్యార్థి విభాగం ఓయూ అధ్యక్షుడు వినోద్ నాయక్ విధాది విభాగం సభ్యులు సతీష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో మెరుగుపడిన ఓటింగ్ శాతం

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



కూకట్ పల్లిబీ జూన్ 4(వాయిస్ టుడే): కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాంతాన్ని గణనీయంగా మెరుగుపరుచుకుందని, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బండి రమేష్ 56% 67 వేల ఓట్లు పోలయ్యాయని, కేవలం ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి పోటీ చేసిన సునీత మహేందర్ రెడ్డి 48.4% ఓట్లు పోలయ్యాయని తెలిపారు. 86000 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయని, కాగా సుమారు 20వేల ఓట్లు అధికంగా కాంగ్రెస్ పార్టీ తెచ్చుకుందని, గత 15 సంవత్సరాలుగా కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీకి సరైన నేతలేని పరిస్థితిలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేవలం 15 రోజుల వ్యవధిలో బండి రమేష్ కు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీటు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు రమేశ్ తన అస్త్ర శస్త్రాలను సమకూర్చుకుని ఎన్నికల రంగాల్లోకి దిగి 67 వేల ఓట్లు సాధించారు. అయితే రమేష్ ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీని అంటిపెట్టుకుని తన సేవలు కొనసాగించారు. ప్రతిరోజు బాలానగర్లోని పార్టీ కార్యాలయం రావడం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం, కార్యకర్తలు ఏ కార్యక్రమం చేపట్టిన అభ్యంతరం తెలపకుండా వెళ్లడం పరిచయాలను పెంచుకోవడం ద్వారా పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి గలిగారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ప్రకటించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వాటిని అమలు చేయడంలో రమేష్ విజయం సాధించగలిగారు. దీంతో ప్రజల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల ధోరణి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గత నెల 13 జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి పార్టీ 86వేల ఓట్లను పొందగలిగిందన్నారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ స్పందిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పుంజుందకుడానికి, ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చెరువుగా తీసుకెళ్లి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తామని, పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని, తన అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంటు ఎన్నికల్లో 35% ఓట్లు అధికంగా పార్టీకి వచ్చేలా కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వికారాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి అర్చకులతో ఆశీర్వచనం అందజేసి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి చిత్రపటాన్ని,లడ్డు ప్రసాదన్నీ అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి విజయంతో సాంబరాలు జరుపుకుని బాణసంచా పేల్చి సీట్లు పంచారు

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, జూన్ 4(వాయిస్ టుడే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సర్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేతనారా చంద్రబాబు నాయుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు అఖండ విజయం సాధించడం పట్ల ఎక్కడికక్కడ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆయా అనేతలకు పార్టీల నాయకులు స్వీట్లు పంచి, బాణసంచాకాల్చి విజయాన్ని ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవాడిని సృష్టించి పిఠాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించినసార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం , బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ప్రధానంగా సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం , బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ఈ క్రమంలో ఘన విజయం సాధించిన నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాన కూడళ్లలో బాణసంచా కాల్చుతూ జరుపుకున్న అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శం

### మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయకుమార్ గుప్తా



కూకట్‌పల్లి, జూన్4(వాయిస్ టుడే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవాడిని సృష్టించి పిఠాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన కొణిదల పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శమని కూకట్పల్లి చెందిన జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా అన్నారు.



గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం , బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన పవన్ కళ్యాణ్ 70 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించి విజయం పొందారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమన్న వైసీపీ నేతల అహంకారపు ధోరణికి తన విజయంతో సమాధానం చెప్పారు .అహంకారం ఎప్పటికీ పనిచేయదని గత అధికార ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు. ఎవరిని తక్కువ అంచనా వేయొద్దని తన గెలుపుతో నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను తనదైన శైలిలో అభివృద్ధి చేసి చూపించడం పవన్ కళ్యాణ్ ప్రత్యేకత అన్నారు . తనకు విజయం అందించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో పాటుగా తన మిత్రపక్షులైన కూటమి తెలుగుదేశం, బిజెపి నేతలకు ప్రత్యేక జై కుమార్ గుప్తా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు స్నేహితుల్లో కలిసి తాపాసులు కాల్చి సీట్లు పంచి పెడుతూ సంబరాలు నిర్వహించారు.

## శంభునిపేట సెంటర్లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



వరంగల్ జూన్ 04వాయిస్ టుడే) వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ఘన విజయం సాధించడంతో వరంగల్ నగరంలోని శంభునిపేట సెంటర్లో మంగళవారం సాయంత్రం ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ , బోలుగొడ్డు సారయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, దామరకొండ కరుణాకర్, , కర్ర కుమార్, వలుపదాసు కృష్ణ, మంతెన సునీత, పి మల్లికార్జున్, బత్తిని భద్రయ్య, ఇటికాల అశోక్, ఆవునూరి కుమార్, కంచ మల్లయ్య, జినుక రమేష్, జినుక కుమార్, గౌడ సాంబయ్య, పూసల కిరణ్, బషీర్ బొలుగొడ్డు అనిల్, విలాసాదరం శ్రీను, చంద్రమౌళి, ముత్తినేని రామ్మూర్తి, బండ్ల ప్రవీణ్, శివ కుమార్, అవునూరి రవి, కేడల శేఖర్, రమేష్ విజయ, హేమలత, అరుణ, లావణ్య, రేణుక, పద్మావతి, సంధ్య, కల్పన పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తన సమీప బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 2,22,170 ఓట్ల మెజార్టీతో విజయం.**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి (నేటితరం ప్రతినిధి):- భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ 2 లక్షల 22 వేల 170 ఓట్లతో భారీ విజయాన్ని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కైవసం చేసుకున్నారు. మొదటి రౌండ్ నుండి 23 రౌండ్ల వరకు కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి కాంగ్రెస్ పార్టీ 6,29,143 సాధించి తన సమీప ప్రత్యర్థి పై 2,22,170 ఓట్లతో గెలిచారు. బిజెపి అభ్యర్థి4,06,973 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో ఉండగా, బిఆర్ఎస్ పార్టీ 2,56187 ఓట్లతో తృతీయ స్థానం, సిపిఎం 28,730 ఓట్లతో నాలుగో స్థానంలో ఉన్నది. స్వతంత్ర అభ్యర్థులు అందరూ 6000 ఓట్లలోపనే ఉన్నారు.

మొదటి రౌండ్ నుండి ఆధిక్యత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన సమీప అభ్యర్థి బిజెపి పై మొదటి రౌండు నుండి ఆధిపత్యాన్ని కొనసాగించారు. మొదటి రౌండ్లో కాంగ్రెస్ పార్టీ తమ సమీప అభ్యర్థి పై 9800 ఓట్లు, రెండవ రౌండ్లో 18,295, మూడవ రౌండ్లో 26,083 ఓట్లు, నాలుగో రౌండ్లో 37,872, ఐదవ రౌండ్లో 46,793,ఆరవ రౌండ్ లో 58,684 ఏడవ రౌండ్లో 67 027, ఎనిమిదో రౌండ్లో 77,211 9వ రౌండ్లో 91, 692, పదవ రౌండ్లో 1,01,0 46, 11వ రౌండ్లో 1,08,88 ఓట్లు, 12వ రౌండ్లో 1,17,308 ఓట్లు, 13 రౌండ్లో 1,27,400 కోట్లు 14 వ రౌండ్లో 1,41, 251 ఓట్లు, 15వ రౌండ్ 1,55,023, 16 వ రౌండ్లో 1,69,933, 17వ రౌండ్లో 1,846 626, 18 వ రౌండ్లో 1, 95,419, 19వ రౌండ్ల 203,540, 20వ రౌండ్ 2,09,914, 21 రౌండ్ 2,15, 673, 22 రౌండ్లో 2,21,276,23 రౌండ్లో 2,22,170ఓట్ల మెజార్టీతో గెలిచారు.

### బిజెపి షాక్..

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ఊహించిన బిజెపికి ఫలితాలు చూసి కండ్లు బైరు కమ్మాయి. మొదటి రౌండ్ నుండి కాంగ్రెస్ ఆధిపత్యం తో ముందంజలో ఉంది. ఇది తెలుసుకున్న బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కౌంటింగ్ హాలు రాకుండానే వెళ్లిపోయారు. కేంద్రంలో బిజెపికి మెజార్టీ సీట్లు వచ్చిన స్థానిక నాయకులలో అసంతృప్తి ఉంది. కేంద్రంలో మోడీ భువనగిరిలో బూర అనే నినాదం బెడిసి కొట్టింది. అదేవిధంగా టిఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేష్ కౌంటింగ్ హాల్ రాలేదు ముఖ్యమైన నాయకులు కౌంటింగ్ వద్దకు రాలేదు ముందస్తుగా వారు ఓడిపోతామని ప్రిపరేషన్ లో ఉన్నారు.

### ఆనందంలో కాంగ్రెస్ శ్రేణులు

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందంలో మునిగితేలారు. నియోజకవర్గంలో మొదటిసారి ఎన్నికల జరిగినప్పుడు ఒక లక్ష పైచిలుకు ఓట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పొందగా, బూర నర్సయ్య గౌడ్ 30 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందగా మూడవసారి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదువేల పైచిలుకు ఓట్లతో మాత్రమే గెలుపొందారు కానీ నాలుగో సారి ఎవరు ఊహించని విధంగా 2,22,170 విజయం సాధించారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు



తొర్రూర్ జూన్ 04 వాయిస్ టూడే: పార్లమెంట్ ఎన్నికల లో బిజెపి మూడవ సారి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ రోజు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యం లో సంబురాలు చేయడం జరిగింది.బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యం లో స్థానిక పట్టణ విశ్రాంతి భవనం వద్ద బాణా సంచాలు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపు కున్నారు.ఈ సందర్బం గా బీజేపీ పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ.,వరుస గా మూడు పర్యాయాలు విజయం సాధించడం చారిత్రాత్మక ఘట్టం అని,నరేంద్రమోడీ నాయకత్వం లో ధేశం సుభిక్షం గా ఉంటుంది అని నమ్మి ప్రజలంత బిజెపి ని ఆదరించి మూడవ సారి ప్రధాని గా నరేంద్రమోడీ ని గెలిపించారని తెలియ చేశారు.కాంగ్రెస్ పార్టీ బిజెపి పై అబద్దాలు విష ప్రచారం చేసి రాజకీయ పబ్బం గడిపి ప్రజల ను మోసం చేసి ఓట్లేయించుకున్నదని, విపక్షాలు ఎన్ని కుట్రలు- కుతంత్రాలు చేసిన ప్రజలంత మోడీ నాయకత్వం పట్ల విశ్వాసాన్ని చాటారు అని తెలియ చేశారు.ప్రదాని నరేంద్రమోడీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ కుండ పని చేస్తారని తెలియచేశారు.బిజెపి కి ఓటేసి ఆశీర్వదించిన ప్రజల కు ధన్యవాదాలు తెలియ చేశారు.కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శులు కొలుపుల శంకర్,రచ్చ.కుమార్,కస్తూరి.పులేందర్,అలిసేరి.రవిబాబు,పైండ్ల రాజేష్,గడల శేఖర్,గట్ల భరత్,కాగు నవీన్,గంధం రాజు,గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, సందీప్, కొండ యాకన్నగౌడ్,గుండా సురేష్,కె యాకన్న, నూకల.నవీన్, శివసాయి, శ్రీనాథ్, శివ, సురేష్, హరీష్,ఉదయ్,నాగేష్,సంతోష్,తదితరులు,పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజక వర్గ ప్రజల కు కృతజ్ఞతలు

**ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి, నియోజక వర్గ ఇంఛార్జ్ ఝూన్సీరెడ్డి**



తొర్రూర్ జూన్ 04 వాయిస్ టూడే: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కడియం కావ్య కు అత్యధిక మెజార్టీ తో విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేసి,కాంగ్రెస్ పార్టీ కి అండ గా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కు,కార్యకర్తల కు ప్రజా ప్రతినిధుల కు పాలకుర్తి ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి, నియోజక వర్గ ఇంఛార్జ్ ఝూన్సీ-రాజేందర్ రెడ్డి లు అభినందనలు,కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియ చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,2023 ఎన్నికల లో పాలకుర్తి నియోజక వర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అండ గా నిలిచారని తెలియ చేశారు.అదే స్ఫూర్తి తో ఎంపి అభ్యర్థి కడియం కావ్య కు అండ గా నిలిచి వరంగల్ పార్లమెంట్ లో పాలకుర్తి నియోజక వర్గాని కి ప్రత్యేక గుర్తింపు ని తీసుకు వచ్చారని,తెలియచేశారు.అసెంబ్లీ ఎన్నికలు,పార్లమెంట్ ఎన్నికల ను స్ఫూర్తి గా తీసు కొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని,ప్రతి పక్ష పార్టీల కు మట్టి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కు పిలుపు నిచ్చారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**- రిటర్నింగ్ అధికారి/ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

వరంగల్ జూన్ 04 (వాయిస్ టుడే) వరంగల్ 15 ఎస్సి పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక పరిధిలో పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లకు చెందిన స్ట్రాంగ్ రూములను కేంద్ర ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లు బండారి స్వాగత్ రణవీర్ చంద్, రాజేష్ కుమార్, ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో మంగళవారం ఉదయం 6 గం.లకు తెరవడం జరిగిందని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉ 8 గం.లకు పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు, ఈ వి ఎం ల లెక్కింపు చేపట్టడం జరిగిందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించుటకు కౌంటింగ్ పరిశీలకులుగా వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లకు బండారి స్వాగత్ రణవీర్ చంద్, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, పరకాల అసంబ్లీ సెగ్మెంట్లకురాజేష్ కుమార్,ల ఆధ్వర్యం లో తొలి రౌండ్ లెక్కింపు నుండి గెలుపొందిన అభ్యర్థికి ధృవ పత్రం అందజేసే వరకు వెన్నంటే ఉండి సమీక్షించడం జరిగిందని, పర్యవేక్షిస్తూ రౌండ్ రౌండ్ కు తగు సలహాలు సూచనలు ఇస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి పరిశీలకులు వివరించడం జరిగిందని, కౌంటింగ్ ముగిసిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడం జరిగిందని, వినియోగించిన ఈ వి ఎం లను, వివి ప్యాట్ లను వాటి నుండి ఓటు వేయడం ద్వారా లభించిన



ఓటు స్లిప్పులను విడదీసి పోలింగ్ కేంద్రాల వారిగా ఆయా నియోజకవర్గంలోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచేందుకు పటిష్ఠ పోలీస్ ఎస్కార్ట్, బందోబస్తు నడుమ తరలించినట్లు ఆమె పేర్కొన్నారు.మంగళవారం జరిగిన లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ఏలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరగడం చాలా సంతోషమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ జారీ చేసినప్పటి నుండి లెక్కింపు ప్రక్రియ ముగిసే వరకు ఏడు అసంబ్లీ సెగ్మెంట్ల కు జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఉఎన్నికల అధికారులు, విధులు నిర్వహించిన సిబ్బంది, ప్రజలను, జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చెరవేసిన మీడియా ప్రతినిధులను ఆర్ ఓ, కలెక్టర్ ప్రావీణ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు భవేశ్ మిశ్రా, సిక్తా పట్నాయక్, షేక్ రిజ్వాన్ బాషా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి, డిసిపిలు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం.

### పర్యావరణం మీద ఒక కథనం

**(వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

పర్యావరణ పరిరక్షణ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది ఇది ఏ ఒక్కరి వల్లో అయ్యే పని కాదు అందరం చేయి చేయి కలిపి సమిష్టిగా ముందుకు సాగితేనే ఫలితాలను అందుకుంటాం.

పర్యావరణ పరిరక్షణ అంటే భూమి నీరు గాలి చెట్లు జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న పకృతి ఇదే మనిషి మనుగడకు దిక్సూచి మన భారతీయ మహర్షులు పర్యావరణాన్ని రెండు భాగాలుగా అభివర్ణించారు ఒకటి మన చుట్టూ ఉన్న భావ్య పర్యావరణం రెండవది అంతర్గత పర్యావరణ రెండిటిని కూడా ఆ భగవంతుడే సృష్టించాడు ఈ రెండిటి మధ్య సంబంధం ఉంది దానిని మనం అర్థం చేసుకోవాలి.

పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక రసాయనిక జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించి వినియోగించడం దీనివల్ల ప్రతిచోట వీటి సాంద్రత పెరిగి పర్యావరణంలో కాలుష్యం ఏర్పడుతుంది. నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లుతుంది దీనికి కారణం కాలుష్యం.

**భారతీయ మహర్షులు.**

భారతీయ మార్షులు యావత్ ప్రకృతిని ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించారు సౌర శక్తిని సూర్యదేవునిగా కొలిచారు భారతీయ సంస్కృతిలో జలాన్ని దేవీ స్వరూపాలుగా కొలిచారు నదులను జీవధాయని అయిన మాత్రలుగా భావించారు అందుచేత మన భారతీయులు నదులు వెంట సనాతన ధర్మాలు ఉద్భవించి ముందుకు కొనసాగుతుంది. మన భారతీయుల సంస్కృతిలో అరటి రావి మర్రి తులసి మామిడి మొదలైన చెట్లను పూజిస్తారు ఆంగ్లేయులు స్వార్థపూరిత ఆర్థిక ప్రయోజనాల కోసం భారతదేశంలో పర్యావరణాన్ని నాశనం చేయడం ప్రారంభించారు వారి విధ్వాసకర విధానాల వల్ల భారతదేశంలో పర్యావరణం దెబ్బతిన్నది.

**భారత రాజ్యాంగం 1950లో అమల్లోకి వచ్చింది.**


భారత రాజ్యాంగం 1950లో అమల్లోకి వచ్చింది కానీ అందులో పూర్తి స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అధికారాలు జోడించబడలేదు 1972లో జరిగిన స్టాక్ హెూమ్ సమ్మేళనం కారణంగా భారతదేశంలో పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించటం ఆరంభించింది.

ఐక్యరాజ్యసమితి 1974 జూన్ 5న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది అమెరికాలో స్పోకనే నగరంలో తొలిసారి ఈ సమావేశం నిర్వహించారు. 19706లో జరిగిన రాజ్యాంగ సవరణలు అధికారులు 48 ఏ. 51 ఏ లను జోడించారు. 51 ఏ /6. పౌరులు పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధికి తోడ్పడుతూ అన్య జీవుల పట్ల సహానుభూతిని కలిగి ఉండాలని తెలుపుతుంది.

**ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యానికి ముఖ్య కారణాలు.**

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యానికి ముఖ్య కారణాలు. జల కాలుష్యం. వాయు కాలుష్యం. భూ కాలుష్యం .శబ్ద కాలుష్యం. జల కాలుష్యం అంటే భూగోళంపై 80 శాతం జలాలు విస్తరించి ఉంది అయినప్పటికీ మనం త్రాగటానికి స్వచ్ఛమైన నీరు దొరకటం





లేదు స్వచ్ఛమైన నీటి లభ్యత చాలా తక్కువ స్థాయిలో ఉంది ఎక్కువ శాతం నీరు కలుషితమై ఉప్పునీటితో ఉప్పునీటి రూపంలో ఉంది లభించే పరిశుభ్రమైన నీరు మనుషుల తప్పిదాల వల్ల పనికిరాకుండా పోతుంది దీనివల్ల కేవలం మనుషులకే కాకుండా సమస్త ప్రాణకోటి జలచరాచులు తీవ్రంగా దెబ్బతింటున్నాయి భూగర్భ కాలుష్యం ఆపడానికి మనం తీవ్రంగా ప్రయత్నం చేయాల్సి ఉంటుంది వ్యవసాయాన్నికి త్రాగటానికి శుభ్రమైన నీరు అవసరం ఉంటుంది జలాన్ని రక్షించటం పరిశుభ్రంగా ఉంచటం మనందరి బాధ్యత మన నదులను మాతగా పూజిస్తాము తల్లి భావించే గంగా యమునా గోదావరి నదుల పరిస్థితి మనకు తెలియాలి నివాస ప్రాంతాలను వచ్చే రసాయనాలు వ్యర్థాలు, చెత్త చెదారం పరిశ్రమల నుండి వచ్చే విషతుల్య రసాయనాలు నదులలో కలుస్తాయి వీటి పర్యావసనాలు మూలంగా నదులన్నీ మురికి కాలువలుగా మారిపోయాయి.

పర్యావరణ పరిశోధకుల కథనం ప్రకారం వృక్షాలను నరికి వేయటం కారణంగా నీటిని సౌరక్షించే వృక్షజాతులు కరిగిపోయి అనావృష్టి సమస్య అధికమవుతుంది అంటున్నారు.

**వాయు కాలుష్యం..**

వాయు కాలుష్యం వల్ల ప్రస్తుతం పెరుగుతున్న పట్టణీకరణ వాహనాల నుండి వచ్చే పొగతో వాయు కాలుష్యం పెరిగిపోతుంది పెద్ద ఇండస్ట్రియల్ ఫ్యాక్టరీ కంపెనీల నుంచి వచ్చే వాయు కాలుష్యం వాతావరణం లో కలిసి విషపూరితమైన వాయువును చేరి ప్రాణవాయువు తగ్గిపోతుంది ప్రపంచవ్యాప్తవ్యాప్తంగా 90% ప్రజలు కలుషితమైన గాలివాయువు వాహనాల నుండి వచ్చే కాలుష్యము నుండి వెలువడే పొగ మనం పీల్చే గాలి కలుషితం చేస్తుంది ఈ పొగతో కార్బన్ డయాక్సైడ్ కార్బన్ మోనాక్సైడ్ సల్ఫర్ డయాక్సైడ్ వంటి వాయువులు విడుదలవుతాయి ఇది గాలి గాలితో కలిసిపోయి గాలిలో సల్ఫర్ డయాక్సైడ్ అది అధికంగా ఉండటం వల్ల ఆమ్ల వర్షాలు కురుస్తాయి. దీనికి కారణం అనేక రకాలైన శ్వాస రోగాలు క్యాన్సరు భయంకరమైన వ్యాధుల బారిన పడి వేగంగా విస్తరిస్తున్న ఈ కాలుష్యం వల్ల సమస్త ప్రాణకోటి వృక్షజాతులు ప్రమాదంలో పడుతున్నాయి.

**శబ్ద కాలుష్యం..**

ప్రపంచవ్యాప్తంగా శబ్ద కాలుష్యం ఎంతో ప్రమాదకరమైనది. శబ్ద కాలుష్యం పెరుగుతున్న జనాభా పట్టణీకరణ మరియు పారిశ్రామికరణతో శబ్దం కాలుష్యం మానవ జీవితం ఆరోగ్యం మానసిక పరిస్థితులకు దారితీస్తాయి చెవిటితనం త్వరగా వస్తుంది.మరియు రోజువారి వాహనాలు హారంలో లౌడ్ స్పీకర్లు మ్యూజిక్ సిస్టములు పారిశ్రామిక కార్యకలాపాలు శబ్ద కాలుష్యానికి దోహదం చేస్తాయి.

**భూ కాలుష్యం.**

భూమి మనిషికి పుణ్యదాయిని పవిత్రమైన భూమిని తన స్వార్థ ప్రయోజనాలు సుఖ భోగాల కోసం అనేక రకాలుగా నాశనం చేస్తున్నాం గృహ వ్యర్థాలు చెత్తాచెదారం వల్ల భూసారం దెబ్బతింటుంది వివిధ రకాల ప్లాస్టిక్ పాలిథిన్ మరియు సీసాలు వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా భూమి పొరల్లో నిల్వ ఉండి భూమిలో కనిజశక్తిని నాశనం చేసి పంటలు పండగ పసుపక్షాదులు వీటిని తినటం వల్ల చనిపోతున్నాయి ప్లాస్టిక్ కాలుష్యం ప్రమాదానికి సంకేతాలు. భూమి కాలుష్యానికి కారణాలవుతున్నాయి ఈ పర్యావరణ కాలుష్యం కారకాల నుండి మనం కాపాడుకోవడం ప్రతి వ్యక్తి యొక్క బాధ్యత నివారణ చర్యలు తీసుకోకపోతే మనం ముందు భవిష్యత్ తరం పెను ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుంది ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతను నిర్వర్తించాల్సి లేకపోతే మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని చెప్పవచ్చు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణాన్ని కాపాడుదాం... భావితరానికి బాటలు వేద్దాం.

### జూన్ 5 ప్రపంచ పర్యావరణదినోత్సవం

జూన్ 5న విశ్వవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకోవాలనే దీన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పర్యావరణ కార్యక్రమాలు యు ఎన్ ఈ పి. నిర్వహిస్తూ జాగృతి పరిచే ప్రయత్నాలు చేస్తుంది ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి 1972లో ప్రారంభించింది ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి ఒక సమ్మేళనం నిర్వహించింది అన్ని దేశాలను ఆహ్వానించింది స్వీడన్ లో నిర్వహించిన ఈ సమావేశం సుమారు 119 దేశాలు పాల్గొన్నాయి .ప్రతి సంవత్సరం జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకోవాలని తీర్మానించారు.

## సబ్సిడీపై జీలుగా విత్తనాల పంపిణీ



వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు ఇవ్వటం జరుగుతుందని మండల ఇన్చార్జ్ వ్యవసాయ అధికారి పి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు జీలుగా విత్తనాలు కావలసిన రైతులు భూమి పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ తో వచ్చి వ్యవసాయ కార్యాలయంలో చింతలపాలెం మండల కేంద్రంలో దరఖాస్తు చేసుకొని ఆన్లైన్ పర్మిట్ తీసుకొని ప్రాథమిక వ్యవసాయ సొసైటీలో తీసుకోవాలని తెలిపారు 30. కేజీల .జీలుగల ధర 2790/ ప్రభుత్వ సబ్సిడీ 1674/ సబ్సిడీ పోను రైతు చెల్లించాల్సిన ధర 30 కేజీలకు 1116 /రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలిపారు

## బంగారు ఆభరణాల చోరీ

వాయిస్ టుడేన్యూస్ చింతలపాలెం మేళ్లచెరువు ప్రతినిధి: సూర్యాపేట జిల్లా నేలచెరువు మండల కేంద్రంలో మేళ్లచెరువు గ్రామంలోని శ్యామల శ్రీనివాసరెడ్డి ఇంట్లో తేదీ 1.జూన్.2024 రోజున అతని భార్య మరియు కూతురు వారి ఇంటికి తాళం వేసి షాపింగ్ నిమిత్తం హుజూర్నగర్ వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసేవరకు ఇంటిలోని బీరువా తెరిచి అందులోని వస్తువులు చెల్లాచెదురుగా పడటంతో శ్రీనివాస్ రెడ్డి భార్య సుజాత బీరువాలో వెతకగా బీరువాలోని వారి యొక్క బంగారు ఆభరణాలు కనిపించలేదు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వారి యొక్క బంగారు ఆభరణాలను దొంగలించినారు ఇట్టి విషయం గురించి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడమైనది.

## హుజురాబాద్‌లో కాంగ్రెస్‌కు మెజారిటీ

**పోటీలో నిలబడ్డ కాంగ్రెస్,రెండో స్థానానికి కాంగ్రెస్**

**హుజురాబాద్ లో అన్ని తానై నడిపించిన వొడితల ప్రణవ్. ఎమ్మెల్యేగా ఉన్న హుజురాబాద్ లో పని చేయని కౌశిక్ రెడ్డి మంత్రం**



హుజురాబాద్ జూన్ 4(వాయిస్ టుడే): మంగళవారం వెలువడినటువంటి లోక్ సభ ఫలితాల్లో ఆశించిన ఫలితం రాకపోయినా బీజేపీ,బిఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టి గట్టి పోటీ ఇచ్చామని హుజురాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నుండి అద్భుతమైన మెజారిటీ ప్రజలు ఇచ్చారని దీనికి నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. హుజురాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉన్నా కూడా బిఆర్ఎస్ పార్టీ కంటే ఎక్కువ ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసినందుకు,పార్టీపై నాపై ఎల్లప్పుడూ ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటూ,ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ సైనికులకు అభినందనలు తెలియజేస్తూ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపట్టబోయే ఏ పథకాన్ని అయినా హుజురాబాద్ గడపగడపకు అందించేలా కృషి చేస్తానని మీ ఇంటి బిడ్డగా ప్రతి సంక్షేమ పథకాన్ని మీ గడపగడపకు అందిస్తానని తెలియజేశారు.మరొకసారి హుజురాబాద్ నుండి మంచి మెజారిటీ ఇచ్చినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



## జమ్మికుంటలో పవన్ గెలుపుపై అభిమానుల సంబరాలు

జమ్మికుంట జూన్ 04 (వాయిస్ టుడే):సినీ నటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యే గా అత్యధిక మెజార్టీ తో గెలిచిన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణములో అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు, ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పారందుల క్రాంతికుమార్, ఎల్కాపెల్లి శివ (లారెన్స్ పవనిజం),బైరగోని అరవింద్ గౌడ్, జంపాల పవన్, మేకల మహేందర్, చందు, అఖిల్, అయోధ్య, సురేష్,తప్పేట శ్రావణ్ కుమార్, చిట్టిమల్ల కిరణ్, కత్తి సురేష్, ఈదునూరి అజయ్,తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి పార్లమెంటు ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపు..!

పెద్దపల్లి జిల్లా: జూన్ 4 (వాయిస్ టుడే) గోదావరిఖని: పార్లమెంటు ఎలక్షన్లో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1,31364 మెజారిటీతో గెలుపొందగా గెలుపు పత్రానికి జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులతో కలిసి గెలుపు పత్రాన్ని అందుకున్న గడ్డం వంశీ కృష్ణ. ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పై 1, 31, 364 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు మంగళవారం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సర్టిఫికేట్ ఇచ్చారు. బిఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. వంశీకృష్ణ 4, 75, 587, గోమాస శ్రీనివాస్ 3, 44, 223, కొప్పుల ఈశ్వర్ 1, 93, 356 ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు వంశీకృష్ణను అభినందించారు.

## గుండా తిరుపతయ్య కు ఘన నివాళి,అంతిమయాత్రలో పాడే మోయడానికి పోటీబడ్డ ఆత్మీయులెందరో

### – నంది అవార్డు గ్రహీత ప్రభు



జమ్మికుంట జూన్ 4(వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు గుండా తిరుపతయ్య సోమవారం సాయంత్రం గుండెపోటుతో హఠాత్ మరణం చెందగా మంగళవారం ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి, తన అంతిమయాత్రలో పాల్గొని పాడమోసి కన్నీటి వీడ్కోలు పలికిన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ గుండా తిరుపతయ్య నాలుగు దశబ్ద కాలంలో కులాలకు, మతాలకు సబ్బండ వర్గాలతో సోదర భావంతో, ప్రేమగా పలకరిస్తూ హఠాత్ మరణం చెందిన ఆర్యవైశ్య సమాజానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు తీరనిలోటని అన్నారు.

తన దయనంతనే జీవితంలో తనకోసం కాకుండా ఆర్యవైశ్య కులంలో ఎవరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ వెళ్లి వాళ్ల ఆపద అవసరం తీరేదాకా వెన్నంటు ఉండే గొప్ప మానవత వాది అని అభివర్ణిస్తూ ఆయన్ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.

ఆయన మరణ వార్తను తెలుసుకొని సకలజనులు తండోప తండాలుగా వారి ఇంటికి చేరుకొని అంతిమ యాత్రలో పాల్గొని ఆయన పాడే పోయడానికి ఆత్మీయులుసుమారు రెండు కిలో మీటర్లు పోటీ పడ్డారు. దయానందన జీవితంలో అందరితో సోదర భావంగా ఉంటూ సేవాభావాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.

జీవితపయనంలో డబ్బే ధ్యేయంగా డబ్బు కోసం ప్రాధాన్యతిస్తూ తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేస్తూ పాడు చేసుకుని అదే డబ్బును ఆరోగ్యానికి ఖర్చు పెట్టుకున్న ఫలితం లేకుండా పోతుందని అన్నారు. సమస్య వచ్చిన ఒత్తిడికి లోను కాకుండా మంచి ఆలోచనలతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. అంతిమ యాత్రలో జమ్మికుంట మాజీ ఛైర్మెన్ శీలం శ్రీనివాస్, బి అర్ యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ మరెందరో ప్రముఖులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ గెలుపుతో బిజెపి సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 4: పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికరీంనగర్ పార్లమెంట్అభ్యర్థి బండి సంజయ్ కుమార్ నేను పొందడంతో బోయినపల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు కార్యకర్తలు భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొని టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా రెండు లక్షల 12 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందడంతో సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. మళ్లీ ప్రధానిగా మోడీని చూడాలని ఉద్దేశంతో ప్రజలు బిజెపికి పట్టం కట్టారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు మరోసారి బండి సంజయ్ ని ఎన్నుకున్నారని అన్నారు .బండి సంజయ్ కుమార్ గెలుపుకు కృషి చేసిన మండల ప్రజలకు , నాయకులకు , కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉదారి నరసింహ చారి,జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి,మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి,గంగిపెల్లి స్వామి కుమార్,మారం ఉపేందర్, గిరి, క్యాతం తిరుపతి రెడ్డి, బొటుకు తిరుపతి,లక్ష్మి రాజం,అనిల్, సావనపల్లి అనిల్,సుంక పాక ప్రభు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లోమద్యం పట్టివేత

### ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు ఎక్సైజ్ సీఐ గులా ముస్తఫా




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 4: బోయినపల్లి మండలం కోరం వెంకటరావుపల్లిలో సిరిసిల్ల ఎక్సైజ్ సీఐ గులా ముస్తాఫా ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై దాడులు చేసి మద్యాన్ని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ గులా ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్ సభ ఎలక్షన్ కౌంటింగ్ సమయంలో వైన్స్ షాప్ లు బంద్ ఉండగా అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు విశ్వాసనీయ సమాచారం మెరకు మంగళవారం బోయినపల్లి మండలం కోరెం, మరియు వెంకట్రావుపల్లి గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు .సీఐ తో పాటు ఎక్సైజ్ ఎస్ఐ ప్రణీత్ గౌడ్ , సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మాజిద్, మధు ,జి శీను, ఏ శీను కానిస్టేబుల్లు ఉన్నారు.



## రాజయ్య నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపు!

### కిడ్నీ సమస్యలతో సింగరేణి ఉద్యోగి మృతి

### మృతుని నేత్రాలను దానం చేసిన కుటుంబం అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

పెద్దపల్లి జిల్లా: జూన్. 4 (వాయిస్ టుడే) గోదావరిఖని: గోదావరిఖనిలోని సాయి నగర్‌లో నివాసం ఉంటున్న బూడిద రాజయ్య(55) అనే సింగరేణి ఉద్యోగి, మంగళవారం కిడ్నీ సంబంధిత సమస్యలతో సింగరేణి ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సింగరేణి సంస్థ ఓసీపీ–1లో మెకానికల్ ఫోర్మెన్ గా పని చేస్తున్నాడు. రాజయ్య నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించవచ్చని, కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు సీహెచ్. లింగమూర్తి అవగాహన కల్పించారు. దింతో స్పందించిన కుటుంబ సభ్యులు రాజయ్య నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ సతీష్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. ఇంటి పెద్దను కోల్పోయిన విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రదానం చేసిన మృతుని భార్య రాజేశ్వరి, కూతురు–అల్లుడు ప్రియాంక, అనిల్ కుమార్ ముందుకు వచ్చి మృతుని నేత్రాలను దానం చేసినందుకు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్దీ కవిత, 8వ కాలనీ అధ్యక్షుడు ఆనంతరాములు, లక్ష్మీనారాయణ, బోళ్ల చంద్రశేఖర్ తదితరులు అభినందించారు. రాజయ్య మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## సత్వర న్యాయ పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 4) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో జూన్ 8వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశం ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి జి. భానుమతి తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు మంచి అవకాశమని తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులు అప్పిలు కు అవకాశం లేని అంతిమ తీర్పు అని అన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కాంపౌండబల్ కేసులు, సివిల్ కేసులు,యాక్సిడెంట్ కేసులు చిట్ ఫన్డ్ కేసులు,భూతగాదాలు కు సంబంధించిన కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు, బ్యాంకు ప్రి -లిటిగేషన్ కేసులు, టెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు.

# కరీంనగర్ ఎంపిగా గెలుపొందిన బండి సంజయ్ కుమార్





### 45 శాతం ఓట్లు సాధించిన సంజయ్

### కరీంనగర్‌లో కేసీఆర్, వినోద్ రికార్డులు బద్దలు కొట్టిన బండి

కరీంనగర్ జూన్ 04(వాయిస్ టుడే )బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ మరోసారి ప్రభంజనం సృష్టించారు. బీజేపీ గెలిచిన 8 స్థానాల్లో అత్యధిక ఓట్ల శాతాన్ని సాధించి టాప్ గేర్ లో నిలిచారు. మొత్తం 13 లక్షల 3 వేలకుపైగా ఓట్లు పోలవగా, అందులో శాతం ఓట్లు సాధించడం గమనార్హం. తెలంగాణలో గెలిచిన బీజేపీ అభ్యర్థులందరి కంటే ఎక్కువ శాతం ఓట్లు సాధించడం విశేషం. మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో అత్యధిక మెజారిటీ సాధించారు. 2006 ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు 2 లక్షల 1 వేయ్యి 581 ఓట్లు రాగా, 2014లో వినోద్ కుమార్ కు 2 లక్షల 5 వేల 7 ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకు ఇవే అత్యధిక ఓట్లు. తాజా ఫలితాలతో బండి సంజయ్ ఆ రికార్డులను బద్దలు కొట్టి కరీంనగర్ చరిత్రలో మరో కొత్త రికార్డు నెలకొల్పారు. ఏకంగా 2 లక్షల 25 వేల 209 ఓట్లు సాధించి కరీంనగర్ ఆల్ టైం రికార్డును కైవసం చేసుకున్నారు. ఇగ 2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కు 89 వేల 508 ఓట్ల మెజారిటీ కట్టబెట్టిన ప్రజలు... ఈసారి అనూహ్యంగా అంతకలు మూడు రెట్లు ఓట్లు(2 లక్షల 25వేల పైచిలుకు ఓట్లు) కట్టబెట్టి తమ అభిమానాన్ని చాటుకోవడం విశేషం. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 లక్షల 97 వేల 150 మంది ఓటర్లుండగా... 13 లక్షల 3వేల 690 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈరోజు ఉదయం 8 గంటలకు ఆరంభమైన ఓట్ల లెక్కింపులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ కాకుండా మొత్తం 24 రౌండ్లు లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ సహా తొలి రౌండ్ నుండే బండి సంజయ్ ఆధిక్యత కనబర్చారు. మొత్తం 24 రౌండ్లకు గాను 22 రౌండ్లలో స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తూ వచ్చారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో తొలుత వెనుకబడినప్పటికీ... క్రమేపి మెజారిటీ సాధిస్తూ వచ్చారు. అంతిమంగా 2 లక్షల 25 వేల 209 ఓట్లు సాధించి అఖండ విజయాన్ని అందుకున్నారు. ఇగ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల విషయానికొస్తే... బండి సంజయ్ తన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానం కోసం పోటీ పడాల్సిందేనంటూ పదేపదే చెప్పుకొచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఈ రెండు పార్టీల అభ్యర్థులు తొలి నుండి చివరి దాకా రెండో స్థానం కోసమే నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడటం విశేషం. చివరిదాకా రెండు పార్టీలు పోటీ పడినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ 27.41 శాతం ఓట్లు(3,59,907 ఓట్లు) సాధించి రెండో స్థానంలో నిలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఎంతగా ప్రయత్నించినప్పటికీ 21.49 శాతం ఓట్లతోనే (2,82163 ఓట్లు) సరిపెట్టుకోవడం విశేషం.

మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీజేపీ కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకవైపు వర్షపు చినుకులతో బండి సంజయ్ ను ఆశీర్వదిస్తున్న సమయంలో వేలాది మంది కార్యకర్తలు కరీంనగర్ వీధుల్లోకి తరలివచ్చి సంబురాలు చేసుకున్నారు. ఎస్సారార్ కాలేజీ వద్దకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ, తీన్మార్ డ్యాన్సులు వేస్తూ... బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. కొందరు కార్యకర్తలు బండి సంజయ్ ను భుజాలపైకి ఎత్తుకుని చిందులు వేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యకర్తల ఆనందోత్సవాలు, భారీగా తరలివచ్చిన సంజయ్ అభిమానులతో కరీంనగర్..జగిత్యాల రోడ్డు కిక్కిరిసిపోయింది.

## మూడోసారి ప్రధానిగా మోదీ రావడం హర్షనీయం

### సబ్బుబిళ్ల మీద మోదీ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు



వాయిస్ టుడే జూన్ 5( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ భారత దేశ ప్రధానిగా నరేంద్రమోది 3వ సారి హట్రిక్ విజయం సాధించడం హర్షనీయమని సబ్బుబిళ్ళ మీద మోదీ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి అభిమానాన్ని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్తాయి కలారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వ వ్యాప్తం చేసిన వ్యక్తి నరేంద్రమోధీ అని పేర్కొన్నాడు. మన దేశ ఖ్యాతిని ప్రపంచం పటంలో నిలిపిన మహావ్యక్తి నరేంద్రమోదీ అన్నాడు.

## మహబూబ్ నగర్ ఎంపీగా విజయం సాధించిన డీకే అరుణ



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 4 : రాష్ట్రంలోనే పాలమూరు పార్లమెంటు ఫలితాలు ఆద్యంతం ఉత్కంఠను కలిగించాయి. మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోల్ అయిన ఓట్ల లెక్కింపు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో జరిగింది. కౌంటింగ్ ఆరంభం అయిన తర్వాత ప్రతి రౌండ్ లోను భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ ఆదిత్య తను కనబరిస్తూ వచ్చింది. పదవ రౌండ్ నుండి 14వ రౌండ్ వచ్చేసరికి పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందు రెడ్డి అనూహ్యంగా పుంజుకున్నాడు. బిజెపి అభ్యర్థి డీకే అరుణ మెజారిటీ పూర్తిగా తగ్గిపోయింది. అక్కడి నుంచి పోటీ నువ్వా.. నేనా అన్నట్లు సాగింది. విజయము బిజెపి అభ్యర్థి డీకే అరుణవైపు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు.. ముఖ్య నాయకులు కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు. డీకే అరుణకు మొదటి నుంచి ఆదరణ ఉన్న నారాయణపేటలో 19578, మక్తల్ నియోజకవర్గంలో 949, మహబూబ్ నగర్ లో 7282, దేవరకద్రలో 1,294 ఓట్ల ఆదిత్యతతో బిజెపి అభ్యర్థి డీకే అరుణకు మొత్తం 5,10,747 ఓట్లు రాగ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డికి కొడంగల్ నియోజకవర్గంలో 22000, జడ్చర్లలో 4374, షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 11 వేల ఓట్ల మెజారిటీ తో మొత్తం 5, 06,247 ఓట్లు పోలుకాగా బి ఆర్ ఎస్ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డికి 1,54,792 ఓట్లు వచ్చాయి. మొత్తం 8708 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు గాను బిజెపి అభ్యర్థి డీకే అరుణకు 4000, కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డికి 3136,, బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాసరెడ్డికి 496 ఓట్లు పోలు అయ్యాయి. మొత్తం పై బిజెపి అభ్యర్థి డీకే అరుణ 4, 500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# ఓటమి అయినా ప్రజాతిర్పును గౌరవిస్తూ.. ప్రజా సేవ చేస్తా!

### వెలిచాల రాజేందరావు



కరీంనగర్ జూన్ 04(వాయిస్ టుడే )రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మరియు కరీంనగర్ హుజురాబాద్ నియోజకవర్గాల ఇన్చార్జిలతో కలిసి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ప్రకటించడంలో ఆలస్యం జరగడం ప్రచారానికి కేవలం 15 రోజుల గడువు మాత్రమే ఉండడం వల్ల అక్షింతలు పంచడం మొదలు సంవత్సరం క్రితం నుండే బిజెపి అభ్యర్థి మతపరమైన మరియు అయోధ్య రామ మందిరం లాంటి అంశాలతో రాజకీయ ప్రచారం చేయడం ఇతర విషయాలు ఓటమికి కారణంగా మారాయి.

నన్ను గెలిపించడం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎంతో శ్రమించినారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో అత్యధిక మెజారిటీ రావడం సంతృప్తినిచ్చింది.

ఓటమి చెందినప్పటికీ ప్రజాతిర్పును గౌరవిస్తూ భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం ప్రత్యేక కార్యాచరణతో ప్రజల ముందుకు వెళ్తాం..

ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సింపతి బండి సంజయ్ కి కలిసి వచ్చింది. వారు సంవత్సరం కాలం ముందునుండే ఎన్నికల ప్రచారం సంబంధించి కార్యక్రమాలు సిద్ధం చేసుకున్నారు.

ఎన్నికల్లో ఓటమి చెందిన రాజేందర్ రావు కి సరైన మెజారిటీ ఇవ్వలేకపోయినందుకు క్షమాపణలు చెప్పుకుంటున్నాం

రాహుల్ గాంధీ దేశ సమైక్యత కోసం చేపట్టిన యాత్రలు దేశంలో మార్పు తీసుకోవచ్చాయి. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని బొంద పెట్టాలని చూసిన బిజెపిని ప్రజలు తిరస్కరించి ఇండియా కూటమికి ఓట్లు వేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా

పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తలకిందులు చేస్తూ ఇండియా కూటమి అధికంగా సీట్లు గెలుచుకోవడం సంతోషకరం. ఇండియా కూటమికి ఓట్లు వేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై ప్రజలకు ఉన్న ప్రేమ స్పష్టమవుతుంది. మొదటిసారి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసిన రాజేందర్ రావు కి 3 లక్షల 54 వేల ఓట్లు రావడం పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఇది ఒక ప్రశంసగా మేము భావిస్తున్నాము.

రాహుల్ గాంధీ సభ కోసం కరీంనగర్ లో అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ వర్షం కారణంగా సభ నిర్వహించలేకపోయినాము. ఆ సభ నిర్వహించి ఉంటే మాకు మెరుగైన ఫలితాలు వచ్చేవని భావిస్తున్నాం. బిజెపి ఇప్పటికైనా మతపరమైన విద్వేషాలకు కరీంనగర్ ను కేంద్రాన్ని చేయకుండా ప్రజా సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరించాలని బండి సంజయ్ ని కోరుతున్నాం. గతంలో ఇద్దరు మంత్రులు నలుగురు శాసనసభ్యులు ఉన్నటువంటి బీఆర్ఎస్ నేడు ఒక సీటు గెలవకపోవడం పట్ల ఏ ముఖం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తుందని అడుగుతున్నాం. అన్నారు ఈ ఎన్నికల్లో గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ కు ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలి.

స్థానిక సంస్థల్లో రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాల కంటే ది బెస్ట్ రిజల్ట్స్ వచ్చే విధంగా కృషి చేస్తాము. గెలిచిన బిజెపి అభ్యర్థులు ఇచ్చిన వాగ్దానాల అమలుపై ప్రశ్నించే విధంగా మనందరం పనిచేయవలసి ఉంటుంది. కాంగ్రెస్ చరిత్ర ఏమిటో కాంగ్రెస్ భవిష్యత్తు ఏమిటో స్పష్టంగా చెప్పి ఓట్లు అడిగినాము తప్ప ఎక్కడా ఉద్వేగపూరితమైన మతపరమైన అంశాలతో రాజకీయం చేయలేదు. ఓటు అభివృద్ధి కోసం వేయాలి తప్ప సెంటిమెంట్ రాజకీయాలకు వినియోగించరాదని బిజెపికి ఓటు వేసిన ప్రజలను ఒకసారి పునరాలోచించుకోవాలని కోరుతున్నాము. నేటితో ఈ నియోజకవర్గానికి స్థానికేతరుడైన బీ ఆర్ఎస్ వినోద్ కుమార్ పీడ పోయింది. ఎన్నికల రణరంగంలో మా గొంతును ప్రజల వద్దకు చేర్చిన పాత్రికేయ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

ఈ విలేకరుల సమావేశంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు పురుమల్ల శ్రీనివాస్, ప్రణవ్ బాబు, ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆఖరపు భాస్కర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఏం డి తాజ్, బానోతు స్రావాన్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, పడాల రాహుల్, అబ్దుల్ రహమాన్, మల్యాల సుజిత్ కుమార్, కెడం లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్ రైడింగ్ సిస్టం జీకే ఓసిలోని ఎకో పార్క్‌లను ప్రారంభించబోతున్న సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 4): బుధవారంన సాయంత్రం 03.30 గంటలకు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు మ్యాన్ రైడింగ్ సిస్టం 04.30 గంటలకు జికేఓసి లోని ఎకో పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం జీకే ఓసి లోని వేస్ట్ డంప్ ఏరియా నందు 2000 మొక్కలను నాటు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గౌరవనీయులు ఎన్.బలరాం, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పాల్గొని ప్రారంభించనున్నారు.



## చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యం

### ఎవరూ ఊహించని మెజారిటీని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
### మీ వాణిని ఆర్ఆర్ఆర్ ఢిల్లీలో వినిపిస్తారు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్4): ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లోక్ సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్ఆర్ఆర్ కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారన్నారు. ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. 4,62,011 లక్షల ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించడంలో భాగస్వాములు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక పరిధిలోని ప్రజలంతా ఏం కావాలని కోరుకుంటున్నారో.... వారి పక్షాన ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ తన వాణిని వినిపిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలోని సోనియమ్మ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ దిగ్గజాలు హర్షించేలా ఖమ్మంలోని కాంగ్రెస్ శ్రేణులంతా సంబురాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## రఘునందన్ రావు గెలుపు సందర్భంగా సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు



వాయిస్ టుడే జూన్ 5 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి) మార్కుక్ మండల కేంద్రంలో మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలిచిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి సమక్షంలో బాణాసంచి పేలుస్తూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం గత రెండు నెలలుగా మండుటెండలను లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో నిర్విరామంగా పనిచేసిన మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## రఘురాం రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు

### ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు
### రుద్రంపూర్ సి.ఆర్, క్లబ్ ఆవరణలో గెలుపు సంబరాలు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్4) గత మే నెలలోజరిగిన పార్లమెంట్ ఎలక్షన్ లో మిత్రపక్షాలు సిపిఐ,సిపిఎం, మరియు టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి రికార్డ్ స్థాయిలో భారీ మెజార్టీతో ఉమ్మడి ఖమ్మం జిల్లా లోక్ సభ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం జరిగింది,,ఈ సందర్భంగా రుద్రంపూర్ సి.ఆర్,క్లబ్ ఆవరణలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి కాంగ్రెస్ నాయకులతో బాణసంచాలు కాల్చి స్వీట్స్ తినిపించుకుంటు సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్,ట్రెజరర్ భీముడు,ఫిట్ కార్యదర్శిలు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి, కే.నటరాజ్, బ్రాంచ్ కార్యదర్శులు,విప్లవ రెడ్డి, గోల్కొండ నవీన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సకినాల సమ్మయ్య, కలవాల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్, రామారావు,అసిస్టెంట్ కార్యదర్శి చందులాల్, రమేష్(గని), కొప్పుల కుమార్, భాను కమల్, లెనిన్ బాబు, ప్రభాకర్, సమ్మిరెడ్డి, ట్రెజరర్స్, నరసింహారావు, బాబుద్దిన్,జివిఎల్ శ్రీనివాస్, టిఆర్ఎస్ రాజు, పీఎస్ఆర్ రెడ్డి, పరశురాం, రాజయ్య, అస్గర్ అలీ, శ్రీనివాస్, శ్రీహరి,కాంపల్లి శ్రీనివాస్, ప్రేమ్, గూడూరు మల్లికార్జున్ ,మంతెన నరసింహారావు, ఉమేష్,శ్యాం కుమార్, బి. కొమరయ్య, టి.వెంకటేశ్వర్లు, రంగినేని, దశరథ్,అమర్ లాల్, మోహన్లాల్, ఎస్.మోహన్ రావు, నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 4 2024 (వాయిస్ టుడే): బెల్లంపల్లి ఏరియా గోలేటి, కైరిగూడా ఓపెన్ కాస్ట్లోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గుర్తింపు AITUC సంఘం యూనియన్ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓపెన్ కాస్ట్ యాక్టింగ్ మేనేజర్ రాజేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు. 2022-23కు సంబంధించిన CMPF స్లిప్పులు అందజేయాలని, లోన్ కొరకు దరఖాస్తు చేసుకోని కొన్ని నెలలు గడుస్తున్న కార్మికులకు అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

# సినిమా వాయిస్




## ఆశిష్.. ఆయేషాల ప్రేమ ప్రయాణం మొదలు

దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల తార రకుల్ ప్రీత్ సింగ్. ఇటీవలే తన ప్రియుడితో కలిసి ఏడడుగులు వేసిన ఈ భామ.. ప్రస్తుతం తన రాబోయే సినిమాల చిత్రీకరణలతో బిజీగా గడుపుతోంది. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ జంటగా నటిస్తున్న చిత్రం 'దే దే ప్యార్ దే 2'. 2019లో విడుదలైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా రాబోతున్న చిత్రమిది. అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను ముంబయిలో ప్రారంభించినట్లు ఇన్‌స్టా వేదికగా తెలిపింది రకుల్. ఇందులో అనిల్ కపూర్, టబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భూషణ్ కుమార్, లవ్‌రంజన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మే 1న విడుదల కానుంది. మధ్య వయసు గల ఆశిష్ అనే వ్యక్తి.. 20ఏళ్ల ఆయేషా ప్రేమ కోసం పరితపిస్తుంటాడు. వయసుతో సంబంధం లేకుండా మొదలైన వీరిద్దరి ప్రేమ నెగ్గిందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ప్రస్తుతం రకుల్ కీలక పాత్రలో నటించిన 'ఇండియన్ 2' విడుదలకు సిద్ధంగా ఉంది.

## దక్షిణాది వాళ్లకు బాలీవుడ్‌లో గౌరవం దక్కుతోంది



'ప్రేక్షకులకు ఉత్తరాది, దక్షిణాది తేడాలేం ఉండవు. కథ, తెరకెక్కించిన విధానం బాగుంటే ఏ సినిమానైనా ఆదరిస్తారు' అంటోంది సీనియర్ నటి జ్యోతిక. పాతికేళ్ల కిందట 'డోలీ సజాకే రఖ్‌నా' అనే బాలీవుడ్ చిత్రంతో పరిచయమైన ఆమె.. 'షైతాన్', 'శ్రీకాంత్'లతో మళ్లీ బాలీవుడ్‌కి దగ్గరైంది. 'ఇరవై ఐదేళ్ల తర్వాత ఈ రెండు సినిమాలతో బాలీవుడ్‌లోకి రావడం గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నట్టుగా అనిపించింది' అంటూ ఓ ఇంటర్వ్యూలో తన సంతోషం వ్యక్తం చేసింది. 'ప్రస్తుతం భారతీయ చిత్రసీమ అత్యుత్తమ దశలో ఉంది. ఉత్తర, దక్షిణ అంటూ ప్రేక్షకుడికి ఇప్పుడు తేడాలేమీ లేవు. వాళ్లకి కావాల్సింది వినోదం, మంచి సినిమా అందించడం మాత్రమే. కానీ ఒక నటిగా దక్షిణాదిలో నాకు మంచి పాత్రలు దక్కాయి. దక్షిణాది నటీనటులకు బాలీవుడ్‌లో ఇప్పుడు మంచి గౌరవం దక్కుతోందని చెప్పుకొచ్చింది.



## పోరు బాటలో నాని

'సరిపోదా శనివారం'తో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాని వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య, సాయికుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకుంది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో నానిపై ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. దీనికి రామ్-లక్ష్మణ్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలిసింది. దాదాపు పదిరోజులకు పైగా ఈ షెడ్యూల్ సాగనున్నట్లు తెలుస్తోంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతోన్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఆగస్టు 29న విడుదల కానుంది.

## రిలే పాత్రకు అనన్య గాత్రం



నటనతోనే కాకుండా యానిమేటెడ్ చిత్రాల్లోని పాత్రలకు తమ గాత్రాన్ని అరువుగా ఇస్తూ ఆకట్టుకుంటున్నారు కొందరు బాలీవుడ్ తారలు. కొన్ని రోజులు క్రితం ప్రియాంక చోప్రా 'టైగర్' చిత్రంలోని అంబా అనే ఆడపులి పాత్రకు డబ్బింగ్ చెప్పిన సంగతి తెలిసింది. ఇప్పుడు యువ కథానాయిక అనన్య పాండే కూడా డిస్నీ చిత్రం, హిందీ వెర్షన్ 'ఇన్‌సైడ్ అవుట్ 2'లోని రిలే పాత్రకు డబ్బింగ్ చెప్పనుందట. ఈ విషయాన్ని అనన్య స్వయంగా ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ఈ సినిమాకి కెల్సే మాన్ దర్శకత్వం వహించారు. రిలే మనసులోని ఆరు భావోద్వేగాల చుట్టూ తిరిగే కథనంతో ఈ చిత్రం రూపొందింది. రిలే పాత్రకు తన గళాన్ని అందించడం పట్ల అనన్య తన ఆసక్తిని పంచుకుంది. 'డిస్నీ, పిక్సర్ యానిమేటెడ్ చిత్రాలకు నేను వీరాభిమానిని. ఈ కథలు ప్రేక్షకుల్ని వినోదాత్మక ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. కొన్నేళ్ల క్రితం 'ఇన్‌సైడ్ అవుట్' చూసి నా బాల్యాన్ని గుర్తుచేసుకున్నాను. ఇలాంటి రంగుల ప్రపంచంలోని ఓ కథలో భాగమవుతానని ఎప్పుడూ ఊహించలేదు' అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఆ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ప్రస్తుతం 'కాల్ మీ బె' అంటూ అభిమానుల ముందుకు రానుంది అనన్య.



## 'జ్యువెల్ థీఫ్' ముగించాడు

సీనియర్ నటుడు సైఫ్ అలీఖాన్ 'జ్యువెల్ థీఫ్' చిత్రీకరణ ముగించాడు. ఈ విషయాన్ని నటుడు కునాల్ కపూర్ మంగళవారం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించాడు. కీలక నటీనటులతో కూడిన కొన్ని ఫొటోల్ని పంచుకున్నాడు. సిద్ధార్థ్ ఆనంద్ నిర్మాతగా రాబీ గ్రేవాల్ తెరకెక్కిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ చిత్రమిది. నికిత దత్తా, జైదీప్ అహ్లావత్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. షూటింగ్, అప్‌డేట్స్ విషయంలో మొన్నటిదాకా చాలా గోప్యతను పాటించిన చిత్రబృందం కొద్దిరోజుల కిందటే దర్శకనిర్మాత సిద్ధార్థ్ ఆనంద్, సైఫ్ అలీఖాన్ కలిసి ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. తాజాగా 'చిత్రబృందంలో నేనే సీనియర్ నటుడిని. షూటింగ్ ముగిసినట్టు ప్రకటించే హక్కు నాకుంది' అంటూ చిత్రీకరణ ముగిసినట్టు కునాల్ సరదాగా వ్యాఖ్యానించారు.